SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర పత్రిక స్వీకరణ
చందా వివరాలు

	విజయవాడ ద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై
సంవత్సర చందా	20-80	26-00
అర్ధ సంవత్సరం	10-40	13-00
త్రైమాసిక చందాలు	5-20	6-50
విడి ప్రతి	0-40	

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధంలో గణదేవత చదువుతున్నారా?

విజయం *** విజయవాడ శనివారం 7-11-1970 Regd. H. No. 506 THE ANDHRA PAIRIKA సంపుటి 57 సంచిక 213 6 పుటలు 12 పైసలు

భూకామందులకు, రైతులకు నష్టంలేని విధంగా కౌలుదారీ బిల్లు

వచ్చే శాసనసభ సమావేశంలో సెలెక్టుకమిటీనివేదికసమర్పణ: ముఖ్యమంత్రి ప్రకటన

దేవస్థానాల శ్రేయస్సు కూడా గమనించామని హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ నవంబర్ 6:

భూకామందులకు, రైతులకు, ఎవరికీ నొప్పి కలుగకుండా అందరి శ్రేయస్సును దృష్టిలో పుంచుకొని ప్రభుత్వం, కౌలుదారీ బిల్లును రూపొందించిందని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఇవాళ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

వచ్చే శాసనసభ సమావేశంలో, కవులు దారీ బిల్లు గురించి, సంయుక్త పరిశీలక సంఘం వారు చేసిన నిర్ణయాలు సభవారికి, సమర్పింపబడగలవని, దేవస్థానముల శ్రేయస్సు కూడా, ప్రభుత్వం గమనించిందని, ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలోని ఆహారధాన్యాల నిల్వల విడుదల వివరాలను గూర్చి రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులతో, చర్చించడానికి, కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎ.పి. షిండే, ఆహార సంస్థ అధ్యక్షుడు శ్రీ షేనవాజఖాన్ ఎల్లుండి ఇక్కడకు వస్తున్నారనీ, మధ్య జిల్లాల కలెక్టరులు, రెవిన్యూ బోర్డు సభ్యులు, రెవిన్యూ, పౌర సరఫరాల శాఖల మంత్రులు, యీ సమావేశములో పాల్గొనగలరని ముఖ్యమంత్రితెచ్చారు.

రాల పైన 10 సంవత్సరాలలోపు: 10శాతం, పదిసం త్సరాలపైన 15ఏండ్ల లోపు 15శాతం, 15 సంవత్సరాల పైన 25 సంవత్సరాల లోపు: 25 శాతం, 25 సంవత్సరాల పైన 35 సంవత్సరాలలోపు: 30 శాతం, 35 సంవత్సరాల పైన, 50 సంవత్సరాలలోపు: 40 శాతం, రెండు సంవత్సరాల పైన: 50 శాతం.

విజయవాడలో ఇండ్ల విలువపై పన్ను

రాష్ట్రగవర్నర్ కొత్తఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 6: 1965 ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం క్రింద సంక్రమించిన అధికారాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ గవర్నర్, 1970 అక్టోబరు 1 నుంచి అమలులోకి వచ్చే ఆస్తి పన్ను మదింపునకు సంబంధించి గృహాల పెట్టుబడి విలువలో ఈ క్రింద పేర్కొన్న విధంగా కిమ్మతు తరుగుదల రాయితీ (డిప్రీషియేషన్) యివ్వాలని విజయవాడ పుర పాలక సంఘాన్ని ఆదేశించారు.

రెండు సంవత్సరాలలోపున కట్టిన భవనంలో 7.15 సంగీతశాలల పైన 10 శాతం, రెండు సంవత్సరాల పైన: 50 శాతం.

మంత్రివర్గ విస్తరణ

త్వరలో జరుగవచ్చునని ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6: మంత్రివర్గ విస్తరణ బడ్జెట్ సమావేశం దాకా ఆగుతుందని ఎందుకు అనుకోవాలి అని, రోజూ దానిని గూర్చి అడుగుట, బోగుండడమే, విస్తరణ చేసే ముందు తప్పకుండా పత్రికలవారికి చెబుతామని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యివ్వాళ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

మంత్రివర్గ విస్తరణ బడ్జెట్ సమావేశం దాకా జరుగదు అని ఒక మాట చెప్పరాదా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

ఒక పత్రికవారు అరుగురు కొత్తమంత్రులను చేస్తున్నారని వ్రాస్తే మరొక పత్రికవారు నలుగురిని చేస్తున్నారని వ్రాస్తున్నారనీ అనలు ఎందరిని చేస్తున్నారని ఒక విలేఖరి అడుగగా కొన్ని పంక్తులు చేస్తే అందులో ఏదో ఒకటి యథార్థంగాక తప్పదుగదా అని ముఖ్యమంత్రి చమత్కరించారు.

అస్సాంలో 26 మంత్రులను చేశారు కనుక మీరు యిక్కడ ఎందరిని చేసినా పరవాలేదు అని ఒక విలేఖరి అనగా యిప్పుడు మన రాష్ట్రంలో ఏది మంది సభ్యులకు ఒక మంత్రి వున్నారనీ ముగ్గురు సభ్యులకు ఒక మంత్రిని నియమించిన రాష్ట్రాలు లేకపోలేదనీ ముఖ్యమంత్రి అన్నారు.

సంపన్నులకోసం పన్నుల రాయితీ సాధ్యంకాదు: చవాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 6!

సమాజంలో ఆదాయాలు, జీవన పరిస్థితులలో విపరీత వ్యత్యాసాలు వున్న పరిస్థితులలో కొంతమంది సంపన్నులకు పన్నుల మినహాయింపు కలిగించే ప్రశ్న లేదని ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు వాణిజ్య వర్గాలకు స్పష్టం చేశారు.

భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాజ్య ఆధ్వర్యాన ఏర్పాటయిన అయిదవ అఖిలభారత పన్నుల వ్యవహారాల నిర్వహణాధికారుల మహాసభకు శ్రీ చవాన్ ప్రారంభోత్సవం చేశారు. 300 మంది పన్నుల వ్యవహారాల నిపుణులు, సంస్థల నిర్వహణాధికారులు, రెండు రోజులపాటు జరిగే ఈ సభలో పాల్గొంటున్నారు.

పన్నుల సమీకరణ, సమాజంలో సంపద న్యాయంగా పంపిణీకి పన్నులు ప్రధాన సాధనంగా కొనసాగగలవని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

సమాజ్య అధ్యక్షుడు శ్రీ డి.సి. కొఠారి ఆర్థిక ప్రగతికిగాను పన్నుల మినహాయింపు సౌకర్యాలు వాణిజ్య వర్గాలకు కల్పించవలసి ఉన్నదని వెప్పిన విషయంతో శ్రీ చవాన్ అంగీకరించలేదు. దారిద్ర్యం, నిరుద్యోగం, అనారోగ్యం తొలగించాలేమి, ఆర్థిక అసమానతల నుంచి ఉద్భవిస్తున్న ఆశాంతి, అల్లర్లను విస్మరించడం వాణిజ్య వర్గాలకు అవరోధకరం కాగలదని చవాన్ అన్నారు.

పన్నుల పెరుగుదల రేటుకు అనుగుణంగా పొదుపు రేటు పెరగకపోవడం దృష్ట్యా ఆర్థిక మంత్రిత్వ శాఖ మొత్తం పన్నుల వ్యవస్థను పునః పరిశీలించాలని శ్రీ కొఠారి కోరారు. అభివృద్ధి రేటు పెరుగుదలకు అధిక ఉద్యోగావకాశాల కల్పనకు పెద్ద ఎత్తున పెట్టుబడుల సేకరణ, పారిశ్రామికీకరణకుగాను పొదుపును పెంపొందించాలని ఆయన పేర్కొన్నారు.

పరిశ్రమల స్థాపన, నిర్వహణశక్తి, కార్మికుల నైపుణ్యత, పెట్టుబడులపాటు, శాంతియుత పరిస్థితులు కూడా ప్రగతికి ప్రధానావసరాలని శ్రీ చవాన్ అన్నారు. ప్రశాంత పరిస్థితులలోనే దీర్ఘకాలిక పెట్టుబడులపై నిర్ణయాలు తీసికొనడం సాధ్యమవ్వగలదని అన్నారు.

సాంఘిక న్యాయం లేకుండా ఆర్థికాభివృద్ధిని గురించి మాట్లాడటం అవాస్తవికం కాగలదని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలో కూడా న్యాయమైన పంపిణీ విధానం ప్రధానావసరమైనదని, అన్నారు. ఆర్థిక ప్రగతితోపాటు సాంఘిక న్యాయం సాధనే భారత్ ముందుగల ప్రధాన సమస్య అని, ఈ రెంటిలో దేనిని విస్మరించినా ఫలితం ఉండదని, అందుచేత అన్ని విధానాలు, కార్యక్రమాలు ఈ మనుగడ లక్ష్యం ఆధారంగా కొనసాగాలని శ్రీ చవాన్ చెప్పారు.

ఆదాయాలలో వ్యత్యాసాల తగ్గింపు వల్ల మాత్రమే సమన్యాయపరిష్కారం కాదని, జాతీయాదాయ శీఘ్రగతిని పెంపొందాలని, ఇందుకుగాను పనిచేయడానికి, పొదుపు చేయడానికి, పెట్టుబడి పెట్టడానికి తగిన ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన అన్నారు. అయితే పన్నులకు మాత్రమే ఇలాంటి మినహాయింపు సౌకర్యాలు కల్పించాలని ఆలోచించడం పొరపాటన్నారు.

దారిద్ర్యం, నిరుద్యోగం వంటి తీవ్ర సమస్యల సాధ్యమైనంత త్వరలో అధిగమించడానికి, ప్రజల తరఫున కొనసాగించవలసి ఉంటుంది కొంతమంది సంపన్నులకు ప్రోత్సాహం గించే మినహాయింపు సౌకర్యాలు కల్పించడం కంటే కోట్లాది మంది బీద ప్రజలు పనిచేయడానికి తగిన ప్రోత్సాహం కల్పించడం అవసరమని ఆయన అన్నారు.

పన్నుల వ్యవస్థను ఏ విధంగా మెరుగుపరచాలన్న విషయమై చర్చ జరిపేందుకు ఈ సభ ఏర్పాటు కావటం హర్షదాయకమని శ్రీ చవాన్ అన్నారు.

మినహాయింపు పరిమితులు పెంపుదల, కొన్ని మినహాయింపుల విస్తరణ, వెనాల్టీల తగ్గింపు వంటి విషయాలేకాక, పన్నుల సమీకరణను గురించికూడా చర్చ జరగాలని ఆయన సూచించారు.

వ్యవసాయం, పరిశ్రమలు, ఎగుమతులు, శీఘ్రపెంపొందిన అంగబలం, ఇతర రంగాలలో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ, ఇంకా ఎంతో అసంతృప్తి, నిరాశ అంతటా వ్యాపించి వున్నదని, సస్య విప్లవం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో సంపన్నుల బీదవారి మధ్యవ్యత్యాసాలు పెరిగివారిని సాంఘికసమస్యలు ఉత్పన్నమవుతాయని ఆయన అన్నారు.



రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈనెల 4 వ తేదీన తిరువనంతపురములో విశ్వవిఖ్యాతి వయోలిన్ విద్వాంసుడు శ్రీ యెహూదీ మెనూహిన్‌కు నెహ్రూ అవార్డు అందజేశారు.

ధర్మపన్నులు చెప్పేముందు ఆత్మవిమర్శ చేసుకోడం మేలు

సంజీవరెడ్డికి ముఖ్యమంత్రి జవాబు: తెలంగాణాకు నాయకత్వం విషయంలో '62 లో ఆయన ఏంచేశారని సవాలు

"స్థలం సంజీవరెడ్డిగారు తమ అహాన్ని, క్రోధాన్ని, కక్షను ఎంత త్వరగా అణగించుకుంటే, వారికీ, దేశానికీ కూడా అంత మంచిది" అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 6

శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై విసిరిన విమర్శలకు బదులుగా ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆయన పై విధంగా అన్నారు.

తెలంగాణా ప్రాంతంవారికి నాయకత్వం వప్పజెప్పినే వారి అభిప్రాయాన్ని గురించి ప్రస్తావించి, 1962 లో వారికి అవకాశం వచ్చినప్పుడు నారేమి చేశారని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పత్రికలవారు ఈ ప్రశ్న అయనను అడిగి ఉండవలసిందని, ముఖ్యమంత్రి అన్నారు. బస్సులు, పున్నాకాలు జాతీయం చేస్తే అంతా బాగు చేసినట్లు అవుతుందా అని ఆయన ప్రశ్నించారు.

తాము ఉన్నప్పుడు రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులు తప్ప కొత్తవి ఏవీ రాలేదని శ్రీ సంజీవరెడ్డి చేసిన విమర్శకు జవాబిస్తూ ప్రజలు అంతటి అమాయకులు కారనీ, ఎవరివలన ఏయే ప్రాజెక్టులు వచ్చినదీ అంతా గ్రహించే ఉన్నారనీ, శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

నాగార్జునసాగర్, తుంగభద్ర ప్రాజెక్టులు కూడా ఎవరి వల్ల వచ్చినదీ ప్రజలకు అంతా తెలుసునని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనవసరంగా వివాదాలలోకి దిగడం తమ అభిమతం కాదని, సమయం, సందర్భం వచ్చినప్పుడు కథ అంతా పూసగుచ్చినట్లు చెప్పగలమని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాయలసీమకు పూర్వం ఏమి జరిగినదో, యీ మధ్య ఏమి జరిగినదో కూడా ప్రజలకు తెలుసునని ముఖ్యమంత్రి అన్నారు. మామూలు బడ్జెట్ కేటాయింపులుగాక గ్రామీణ పథకాలు నాక, ఏటా నాలుగు కోట్ల రూపాయలు అదనంగా వెచ్చింపబడుతున్నవని ముఖ్యమంత్రి చెప్పారు.

పూర్వ ముఖ్యమంత్రి చేసిన అవకతవకల ఫలితాలను యిప్పుడు అనుభవిస్తున్నామని మీరు విశాఖలో చెప్పారుగదా అని అడిగ్గా, ఇంకా చాలా చెప్పమని ముఖ్యమంత్రి అన్నారు. ఇంకొకరికి ధర్మపన్నాలు చెప్పే ముందు విమర్శించే ముందు ఆత్మ విమర్శ మంచిదని ముఖ్యమంత్రి చెప్పారు.

అస్సాం కొత్త మంత్రివరం ప్రమాణస్వీకారం

గౌహాతి, నవంబరు 6: శ్రీ మహేంద్ర మోహన్ చౌధురీ నాయకత్వాన 26 మందితో ఏర్పడిన అస్సాం కొత్త మంత్రివరం నేటి ఉదయం ఇక్కడ ప్రమాణస్వీకారం చేసింది.

అస్సాం, నాగాలాండ్ గవర్నరు శ్రీ బి.కె. నెహ్రూ కొత్తమంత్రులచేత ప్రమాణస్వీకారం చేయించారు.

కొత్త మంత్రివర్గంలో కాబినెట్ హోదా మంత్రులు 15 మంది, సహాయ మంత్రులు 8 మంది, ఉపమంత్రులు ముగ్గురు ఉన్నారు. వదవీ విరమణ చేసిన చాలిహా మంత్రివర్గంలో పది మంది కాబినెట్ మంత్రులు, ఆరుగురు సహాయ మంత్రులు, ముగ్గురు ఉపమంత్రులు ఉన్నారు.

పాత్రికేయ స్వాతంత్ర్య విధానాల అనుసరణ

విదేశంపై ఆధారపడుతున్నదన్న విమర్శ నిరాధారం: శ్రీమతి గాంధీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 6:

భారతదేశం ప్రత్యేకించి ఏ దేశం ఎల్లప్పుడూ మోగ్గు చూపడం లేదని, భారత్ ప్రయోజనాలకు అనుగుణమైన స్వతంత్ర విధానాలను అనుసరిస్తున్నదని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ పేర్కొన్నారు.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ నివాసంలో ఏర్పాటైన పంజాబ్, హర్యానా, చండీఘర్ కొత్త కాంగ్రెస్‌వాదుల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ, ఒక పరాయి దేశంపై భారత్‌ఆధారపడుతున్నదనిఆరోపిస్తూ ఇటీవలి కాలంలో హెచ్చుగా విమర్శ జరుగుతున్నదని, ఆమె అన్నారు. ఇది అబద్ధమనీ, నిరాధారమైన విమర్శఅనీ ఆమె ఖండించారు. దేశ ప్రయోజనాలకు దోహదంచేసే స్వతంత్ర విధానాలనే భారత్ అనుసరిస్తున్నదని ఆమె తెలిపారు.

చీలికకు ముందు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కొత్త కాంగ్రెస్ అనుసరిస్తున్నదని, శ్రీమతి గాంధీ చెప్పారు. అయితే ఇప్పుడు ఈ విధానాలను ప్రభుత్వం అమలు పరుస్తున్నదని ఆమె అన్నారు. అనవసరమైన నిరాధార పక్షపాత విమర్శలు ప్రగతి శీలక విధానాలను అమలులో ప్రభుత్వానికి ప్రతిబంధకం కాజాలవని, ఆమె స్పష్టం చేశారు. కొత్త కాంగ్రెస్ విధానాలను అమలుపరిచి ముందుకు పోవడానికి తాము కృతనిశ్చయంతో వున్నామని ఆమె ఉద్ఘాటించారు.

కొత్త కాంగ్రెస్‌వాదులు సంఘటితం కావాలనీ, కొత్త కాంగ్రెస్‌కు వ్యతిరేకులైనవారు ప్రారంభించిన ప్రచారదాడిని శక్తివంతంగా తిప్పికొట్టాలని ప్రధాని ఉద్బోధించారు.

60 బస్తాల బియ్యం లారీ స్వాధీనం

నలుగురి అరెస్టు: విఘా అధికారుల చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6: అరవై బస్తాల బియ్యాన్ని కర్నూలు జిల్లాలోని ఆదోని నుంచి మైసూరు రాష్ట్రంలోని బళ్లారికి అక్రమంగా తీసుకుపోతున్న ఒక లారీని, దానిలోని భాగం అధికారులు మంగళవారంనాడు అంతర్రాష్ట్ర సరిహద్దులో అటకాయించారు.

నలుగురు అక్రమ రవాణాదారులను అరెస్టు కాగా, 1965 దక్షిణరాష్ట్రాల బియ్యం పంపిణీ నియంత్రణ ఉత్తర్వు క్రింద కేసు నమోదుచేసి, ఈ నలుగురు నిందితులను, బియ్యాన్ని, లారీని, కోర్టుతో హాజరు పరచడం జరిగింది.

మైనా పట్ల భారత్ శత్రువైఖరితో మార్పు లేదు: పెకింగ్ ఆరోపణ

హాంకాంగ్, నవంబరు 6

చైనా పట్ల భారత ప్రభుత్వానికి గల శత్రుత్వ వైఖరిలో ఉపయుక్తమైన మార్పు కనిపించలేదని సిన్‌హువా వార్తా సంస్థ నిన్న ఒక ప్రకటనలో ఆరోపించింది.

చైనాతో శాంతియుతంగాను, స్నేహభావంతోను సహజీవనం నెరపాలని తాము నాంచిస్తున్నట్లు భారత ప్రభుత్వం పదేపదే ప్రకటనలు చేస్తున్నప్పటికీ, చైనా వ్యతిరేక కార్యకలాపాలలో నిరంతరం చేతులు కలుపుతూనే వున్నదని ఈ ప్రకటనలో విమర్శించింది.

భారత్‌తో సంబంధాలు మెరుగు పరచుకోవాలని చైనా అభిలషిస్తున్నట్లు ఢిల్లీ నుంచి వార్తలు వెలువడుతున్న సమయంలో చైనా భారత్‌పై ఆరోపణలు చేస్తూ ఈ తాజా ప్రకటన చేసింది.

ప్రదేశంలో పున్న టిబెటన్లికు భారత ప్రభుత్వం సహకరిస్తూ వారి విద్రోహ కార్యకలాపాలకు అది బలపరుస్తున్నదని, చైనాపట్ల శత్రుభావంగల భారతీయులు జరుపుతున్న చైనా వ్యతిరేక ప్రదర్శనలను ప్రభుత్వం బలపరుస్తున్నదని, తైవాన్ ప్రభుత్వంతో సంబంధాలు నెలకొల్పడానికి వారికి అనుమతి ఇస్తున్నదని సిన్‌హువా వార్తా సంస్థ పేర్కొన్నది.

గత నెలలో ఢిల్లీలో కొమింటాంగ్ చైనా, భారత్ విదేశాంగ మంత్రి వాలోత్సవాలు జరుపడం చైనా ప్రజలను తీవ్రంగా కన్నెర్రజేయడం తప్ప మరొకటి కాదని పెకింగ్ ఆరోపించింది.

"తైవాన్‌తో దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనాలని 150 మంది భారత పార్లమెంటు సభ్యులు సంయుక్త ప్రకటన చేశారు. రెండు చైనాల వాదాన్ని ఢిల్లీవర్గాలు సమర్థిస్తున్నట్టు సూచనలు కనిపిస్తున్నవి. పర్యటించిన టిబెట్ యువజన సమితుల బృందానికి టిబెట్‌కు స్వాతంత్ర్యమివ్వాలని తీర్మానం జరిగింది. ఇలాంటి కార్యకలాపాలు భారత్‌తో సంబంధాలను మెరుగుపరచవు" అని పెకింగ్ ఆరోపించింది.

భారత ప్రభుత్వ చర్యలను బట్టి చైనా పట్ల దానికి గల శత్రుత్వ వైఖరిలో ఈ షణ్మాత్రమైన మార్పు లేదని విదేశ సమాచార సంస్థ సిన్‌హువా వార్తా సంస్థ పేర్కొన్నది.

—:o:—

రామచంద్రపురం ఉపఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6: రామచంద్రపురం నియోజకవర్గంనుంచి శాసనసభకు జరిగే ఉపఎన్నికకు శ్రీ సి. ఎల్. సుబ్రహ్మణ్యం తన సతీమణి ఎత్రాజి ఉపసంహరించుకున్నట్టు తెలుస్తోంది. ఇక కొత్త కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మల్లిఖార్జునరావు, ఖండేపల్లి సీతారామయ్యలు మాత్రమే పోటీలో మిగిలారు.

స్వ. వి.

గుంటూరు-మాచర్ల బ్రాడ్ గేజ్ రైలు మార్గం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 6:

గుంటూరు-మాచర్ల రైలు మార్గాన్ని పెద్దది (బ్రాడ్ గేజ్) చేయటానికి, నడికుడి బాపట్లగిద్దలూరు మధ్య కొత్త రైలు మార్గాన్ని వేయటానికి కేంద్ర ప్రభుత్వం చాలా ప్రాధాన్యం యిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి యివ్వాళ చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి యివాళ ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు యిక్కడకు వచ్చారు.

ఈ రైలు మార్గాలను గురించి కేంద్ర మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాతోను, రైల్వే బోర్డువారితోను, మాట్లాడామనీ, బడ్జెట్ అయిపోగానే పున్నందున తక్షణ బడ్జెట్‌లో అది ఉదహరించబడుతుందని పోయినా 1971లో నేనీ విషయమై చర్య తీసుకొనగలనని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ రెండు పథకాలను కలిపి ఖరచైకోట్ల రూపాయలు అవుతాయి కాగలదని ఇంజనీర్లు అంచనా అని ఆయన అన్నారు.

ప్రయాణికుల సౌకర్యానికే గాక నాగార్జునసాగర్ కింద కొత్తగా సాగులోకి వచ్చిన నాలుగైదు లక్షల ఎకరాలలోని ధాన్యం రవాణాకు కూడా ఈ కొత్త మార్గం తోడ్పడగలదని పందుగుల లేదు దగ్గర కృష్ణా నదిపై రైలు వంతెన నిర్మాణం కూడా జరుగగలదనీ యిదివంచి గిట్టుబాటయిన పథకం అని ముఖ్యమంత్రి అన్నారు.

హెచ్చరిక

శ్రీ మక్కపాటి వెంకటరత్నంగారిచే రచయింపబడిన, ద్రౌపతి మానసంరక్షణము అను స్టేజి నాటకము మరియు అందులోని దుర్యోధన మయసభ సీనుకున్నూ, స్టేజీ, స్క్రీన్, గ్రామఫోన్‌రికార్డింగ్, రేడియో, టెలివిజన్, పింటింగ్, పబ్లిషింగ్ హక్కులు శాశ్వతముగా నేను పొందియున్నాను. నా అనుమతి లేకుండా ఎవరైనా పై హక్కులకు భిన్నముగా వ్యవహరించిన, నాచేతనుపబడు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఉప్పలపాటి రాజేంద్రప్రసాద్,
శ్రీరామా బుక్ డిపో,
రాజగోపాలాచారి స్ట్రీట్, గవర్నరుపేట—విజయవాడ—2.

— NAVIN

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు.

శ్రీ అడుసుమిల్లి గంగాధరరావుగారి జీవితమ్ముపై మచిలీపట్నం డివిజనల్ ఆఫీసువారి చేతబడిన నెం. 36374262 రు గల పట్టా పోయినట్లు నోటీసు వచ్చినందున ఈ లోపునుండి నెలలోగా ఎట్టి ఆక్షేపణలు రానిచో డూప్లికేటు పాలసీని జారీ చేయగలము.

(సం) ఎం. రామారావు,
డివిజనల్ మేనేజర్,
మచిలీపట్నం తేది. 5-11-70.

కావలెను

గుమాస్తాలకు, టైపిస్టులకు, బిల్‌కలెక్టర్లకు, కాన్వాసర్లకు, సేల్స్‌మెన్ కావలెను. వివరములతో రిప్లయి కవరు జతపర్చి, వెంటనే వ్రాయండి. Sahara Trading, 42, Shaik Mohideen Subedar Street, Madras-12.

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) For Special & Departmental Tests Summaries & Previous Years Questions & Answers Available. Prospectus Free, Apply to: Account Test Institute, Egmore, Madras-8.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

చిట్ టెండరు నోటీసు

No. 2 694—D3—60 Dt. 2—11—70

కిందనీయబడిన పనికి మొదటి, రెండవ మరియు మూడవ తరగతికి చెందిన రిజిస్టరు కాంట్రాక్టర్లు వద్ద నుండి శ్రీ కాకినాడ, రహదార్లు, భవనములుశాఖ సూపరింటెండింగ్ ఇంజనీరువారు ఆఫీసునందు 22—12—70 తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకొనబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం 3—30 గంటలకు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పనిపేరు	ధరావత్తు సొమ్ము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ పి.డబ్ల్యు.డి. (ఆర్.అండ్‌బి)	టెండరు షెడ్యూలు ఖరీదుసేల్సు టాక్స్‌తోసహా	పనిపూర్తి చేయు కాలము
1.	2.	3.	4.	5.	6.
1.	విశాఖపట్టణము వద్ద మద్రాసు కలకత్తారోడ్ వేషనల్ హైవేపై 5 డై వర్షన్‌రోడు.కి. మీ. 8.665 నుండి 18.569 వరకు క్లర్వర్టులు కట్టుటకు.	రు. 25,000	విశాఖ పట్టణము	రు. 103	ఇరువదినాలుగు మాసములు

టెండరు ఫారముల దరఖాస్తుల కొరకు సూపరింటెండింగ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. (ఆర్. అండ్ బి.) కాకినాడ వర్కిల్, కాకినాడ వారికి టెండరు షెడ్యూలు ఖరీ III OTHER REMITTANCES ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) విశాఖపట్టణమువారి ఎకవుంటు చెల్లించిన చలానాతో జతపరచి 10—12—70 సాయంత్రము 5 గం.లోపున చేరునట్లు పంపవలయును.

టెండరు షెడ్యూళ్ళు 14—12—70 నుండి 20—12—70 వరకు అమ్మబడును. టెండరు షెడ్యూళ్ళను పోస్టు ద్వారా పంపబడవు. అందువలన కాంట్రాక్టర్లు షెడ్యూళ్ళను ఈ ఆఫీసునుండి తీసుకొనవలెను.

(సం. సయ్యద్ బాద్షా మొహియుద్దీన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
(ఆర్ అండ్ బి.) కాకినాడ వర్కిలు, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

చిట్ టెండరు నోటీసు

No. 25 94—D3—60 Dt. 4—11—70

కిందనీయబడిన పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్ద నుండి శ్రీ రహదార్లు మరియు భవనములశాఖ, సూపరింటెండింగ్ ఇంజనీరు వారి ఆఫీసునందు 16—12—70 తేది బుధవారము మధ్యాహ్నము 3—00 గంటల వరకు తీసుకొనబడును. మరియు అదేరోజున మ. 3—30 గంటలకు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పనిపేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము	ధరావతుసొమ్ము ఎవరికాతాకు జమకట్టవలసిన ది.	టెండరు షెడ్యూలు ఖరీదుఅమ్ము కవువన్నుతో	పనిపూర్తి చేయుకాలం
1.	2.	3.	4.	5.	6.
1.	నేషనల్ హైవే నెం 5విశాఖపట్నం భువనేశ్వరంరోడ్ కి.మీా 148.0 నుండి. కి.మీా 156.0 (మై. 583/0 నుండి మై. 588/0) వరకు స్పెషల్ క్రస్టు మరమ్మత్తులు చేయుట.	రు. 7600	ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు పి.డబ్ల్యు.డి. (ఆర్.అండ్‌బి) శ్రీకాకుళం	రు.పై 51—50	పండ్రెండు మాసములు
2.	నేషనల్ హైవేస్ నెం. 5 విశాఖపట్నం భువనేశ్వరం రోడ్ కి.మీా169.6నుండి కి. మీా. 171.6 (మై. 596/5 నుండిమై.లు. 597/6)వరకు స్పెషల్ క్రస్టు మరమ్మత్తులు చేయుట.	1800	ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు పి.డబ్ల్యు.డి. (ఆర్.అండ్‌బి) శ్రీకాకుళం	51—50	ఆరు మాసము
3.	నేషనల్ హైవే నెం.5.విశాఖపట్నం, భువనేశ్వరం రోడ్ కి.మీా.188.0 నుండి కి. మీా.191.0 (మై 607/8 నుండి మై.609/5) వరకు స్పెషల్ క్రస్టు మరమత్తులు చేయుట.	2800	ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు పి.డబ్ల్యు.డి. (ఆర్.అండ్‌బి) శ్రీకాకుళం	51—50	నాలుగు మాసము

ఈ టెండరు ఫారముల కొరకు దరఖాస్తులను సూపరింటెండింగ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. (ఆర్. అండ్ బి.) కాకినాడ వర్కిల్, కాకినాడ వారికి టెండరు షెడ్యూలు ఖరీ III OTHER REMITTANCES ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు పి. డబ్ల్యు. డి. (ఆర్. అండ్ బి) శ్రీకాకుళం వారి ఎకవుంటుకు చెల్లించిన చలానాతో జతపరచి 2—12—70 సాయంత్రము 5—00 గంటలోపున చేరునట్లు పంపవలయును.

టెండరు ఫారములు 8—12—70 తేది నుండి 14—12—70 తేది వరకు అమ్మబడును.

టెండరు ఫారములు పోస్టు ద్వారా పంపబడవు. అందువలన కంట్రాక్టర్లు టెండరు ఫారములను ఈ ఆఫీసు నుండి తీసుకొనవలెను.

(సం.) సయ్యద్ బాద్షా మొహియుద్దీన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
రహదార్లు భవనములశాఖ, కాకినాడ.

పోడూరు సమితిలో కాలనీల నిర్మాణం

పోడూరు, నవంబరు 6: పశ్చిమగోదావరి జిల్లా పోడూరు సమితిలో లంకలకోడేరు—ఆచంట గ్రామములలో నిర్మించబోవు రెండు హౌసింగ్ కాలనీలకు సరిపడ్డారం సబ్ కలెక్టరు శ్రీ టి. వి. ఆనందకుమార్ వేదోక్తముగా పూజ జరిపి శంకుస్థాపన చేశారు. లంకలకోడేరు గ్రామములో 20 నుండికి ఈ కాలనీలో సూతన గృహములు నిర్మిస్తారు. ఇచ్చట ఒక్కొక్క ఇంటికి రు 1500 —లు ఖర్చు అగునని అంచనా వేయబడింది. ఒక్కొక్క ఇంటికి ఇందులో రూ 300 —చొప్పున ఈ ఇండ్లలో చేరగోరువారి నుండి విరాళములు వసూలు చేయబడినవి. మిగిలిన సొమ్ము శ్రీ జిల్లా కలెక్టరు గ్రాంటు నుండి జిల్లా పరిషత్, పోడూరు సమితి నిధులనుండి గ్రామ పంచాయితీ నుండి ఖర్చు చేయబడుతుంది. ఒక్కొక్క యజమాని రు 100—వరకు శ్రమ దానము చేయుటకు అంగీకరించారు.

ఈ సందర్భంలో ఆచంట గ్రామములో బహిరంగ సభ ఏర్పాటు చేయబడినది. సభా ప్రారంభములో ఆచంట సర్పంచి శ్రీ తమ్మినీడి సుబ్బారావు సభికులకు స్వాగతము పలికారు. ఈ సభకు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజా అధ్యక్షత వహించారు.

నర్సాపురం సబ్‌కలెక్టరు శ్రీ టి. వి. ఆనందకుమార్ మాట్లాడ్డతూ జిల్లా గ్రామములో సరియగు స్థలము సమకూరినయెడల ఇంకా ఇటువంటి కాలనీల నిర్మాణమునకు మంజూరు చేయుట జరుగు నని తెలియజేశారు.

బి. డి. ఒ. శ్రీ ఎస్. వి. ఎస్. సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ఇచ్చట హౌసింగ్ కాలనీ పాకీ పనివారికి ఏర్పాటు చేయబడు చున్నదనియు ఇచ్చట నివసించు వారికి మంచి నీటివసతి, రోడ్డు సదుపాయముకూడా ఏర్పాటు చేయబడు నని తెలియ పరచారు.

వండితవిల్లూరు సర్పంచ్ శ్రీ ఇందుకూరి చిన సత్యనారాయణరాజు కూడా ఈ సందర్భములో మాట్లాడుచూ ఈ సమితిలో గల జగన్నాథపురం, గండ్రు గ్రామములోకూడా ఇటువంటి కాలనీలు నిర్మాణము జరుపుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గ్రామ సర్పంచి శ్రీ తమ్మినీడి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

—:o:—

పేశాఖపట్నం జిలాలో పొదుపు రు 24 లక్షలు వసూలు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 6: ఈ జిల్లాలో జాతీయ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమము వారోత్సవములో రు 24 లక్షలు మొదటి మూడు రోజులలోనే నిధికి సమకూరినది. ఇదివరలో రూ 36 లక్షలు సేకరించబడినవి. ఈ జిల్లా వాటాకు రు 80 లక్షలు వసూలు కేటాయించారు. ఈ విషయం శ్రీయుత యస్. యన్. ఆచంట, కలెక్టరు ఒక సమావేశములో ప్రకటించారు. ఈ సమావేశమునకు రాజా సాగి సూర్యనారాయణరాజు, ఆటవీశాఖామంత్రి అధ్యక్షత వహించారు. రాష్ట్ర జాతీయపొదుపు ఉద్యమ రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు —హాజరైనారు.

ఈ సందర్భములో ఉద్యమమునకు డబ్బు యిచ్చి పొదుపు చేసుకుంటున్న సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాన్య మానవుడి ఆర్థిక సౌష్ఠవమునకు పొదుపు ఉద్యమము సహాయపడుతుందన్నారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు రాజా సాగి సీతారామరాజు, మంత్రి సూర్యనారాయణరాజు ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

ప్రాజెక్ట్ వింగ్

శ్రీశైలం హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్ట్

టెండరు నోటీసు నెం: TP/1/70 71

దాఖలు చేయవలసిన ఆఖరు తేది వేళ: 10-12-1970 సా॥ 3 గంటలు

నెల్లూరు ధర్మల్ స్టేషన్‌నుండి శ్రీశైలం ప్రాజెక్ట్ సెంట్రల్ స్టోర్స్‌కు "స్టోయ్‌టఫ్" రవాణాచేయు పనులకై సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. మెకానికల్ వర్కిల్ (శ్రీశైలం ప్రాజెక్ట్, శ్రీశైలం డామ్ తూర్పు) పోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే ఇచ్చిన టెండర్లు అందుకొనబడి, అదేదినము సా॥ 4 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్లు మరియు యితర డాకుమెంట్లు కావలసినవారు యీ ఆఫీసునుండి, పనిచేసే తేది 20-11-70 న॥ 11 గంటలనుండి 8-12-70 వరకు పని దినములలో ఉ॥ 11 గం॥ 10-30 [పది రూపాయలు మరియు ముప్పది పైసలు మాత్రం] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియామీద పే & అకౌంట్స్ ఆఫీసరు శ్రీశైలం ప్రాజెక్టు వారికి శ్రీశైలం ప్రాజెక్ట్ టౌన్‌షిప్ నందలి స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాయందు చెల్లించబడుచున్నట్లు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించి, పొందవలెను. టెండరు షెడ్యూళ్ల ఖరీదు తిరుగు జమ యివ్వబడదు. కాని టెండరు షెడ్యూళ్లు పనులు చేయబడనప్పుడు లేక, నిర్వహణ కారణము లనుమూలంగా వీ టెండరు పిలుపు రద్దు చేయబడినప్పుడుమాత్రం టెండరు షెడ్యూళ్ళఖరీదు తిరుగు జమ యివ్వబడును.

వి. జి. రమోత్తమరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి.
మెకానికల్ వర్కిల్, శ్రీశైలం ప్రాజెక్ట్.

చర్మకారుల పరిస్థితి మెరుగుదలకు కృషి

తెనాలి సభలో పలువురి వివరణ

తెనాలి, నవంబరు 6: తెనాలి సహకారకేంద్ర బ్యాంకు భవనంలో ప్రభుదాసు అధ్యక్షతను తెనాలి తాలూకా చర్మకార సంఘ సమావేశ జరిగింది. తాలూకాలోని వివిధ గ్రామాల నుంచి చర్మకార సంఘీయులు వెయ్యిమంది దాకా వచ్చారు. రాష్ట్ర చర్మకార సంఘాధ్యక్షులు శ్రీ బుర్లా శ్రీనివాసరావు మొదలగు హరిజన నాయకులకు తెనాలి సూర్యా (అర్గనైజరు) పుష్పమాలలు, సూతన వస్త్రాలు సమర్పించారు. అధ్యక్షులు డా. ప్రభుదాసు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ఈ పరిశ్రమకు కోటి రూపాయలు కేటాయించినందుకు వారిని అభినందించాలని, సంఘీయులందరూ ఐకమత్యంతో మన సంఘీయుని నాయకునిగా రానున్నవన్నికలలో ఎన్నుకోవాలనివిజ్ఞప్తి చేశారు.

శ్రీ బుర్లా శ్రీనివాసరావుకు (రాష్ట్ర చర్మకార సంఘాధ్యక్షుడు తెనాలి తాలూకా చర్మకార సంఘం తరఫున) సన్మానం జరిగినది. ప్రభుదాసుగారికి శ్రీనివాసరావుకు సన్మానపత్రం సమర్పించారు. చర్మకార సంఘావశ్యకత, పరిశ్రమాభివృద్ధిని గురించి సర్వశ్రీ సూతక్కి అబ్రహం, సుదర్శనం, మాదుకూరి జాన్సన్, మాతంపాటి జోసెఫ్, తెనాలి మాచ్యూ బి.జె. సాల్మన్‌రాజ, మొదలగ వారు మాట్లాడారు. శ్రీ బుర్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెనాలి తాలూకావారు తనకు గానించినసన్మానానికికృతజ్ఞత తెలియజేశారు.

చర్మకార పరిశ్రమకు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు పూర్తి సహకారం చేస్తామని వాగ్దానం చేశారు. కేంద్రమంత్రి శ్రీ పంజే వయ్య కూడా తగిన సహాయం చేస్తామన్నారు.

తెనాలి తాలూకా చర్మకార సంఘ మాతన కార్యవర్గం ఏర్పడినది :

అధ్యక్షులు శ్రీ గుడిపూడి జేసురత్నం, కార్యదర్శి శ్రీ కొంకలూరి జర్మియా, ట్రెజరర్ శ్రీ ముదునూరి జక్రయ్య, చొప్పరం అబ్రహంలింగాల భిక్షాలు, జెయిన్ సీటరు ఉపాధ్యక్షులు. ఆదిలో చర్మకార సంఘాన్ని స్థాపించి కార్యకర్తగా పనిచేసిన కీ. శే. బందారు పండరం పట్ల తమ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించిరి. తెనాలి తాలూకా చర్మకార సంఘాధ్యక్షులు శ్రీ గుడిపూడి జేసురత్నం వందనసమర్పణ చేశారు. (స్వ.వి.)

గాంధివర్షంపై తోలు బొమ్మలాట ప్రదర్శనానికి

కె. ఎల్ రావు ప్రారంభోత్సవం

విజయవాడ, నవంబరు 6: అస్పృశ్యత నివారణకు గాంధిజీ చేసిన సేవ, దక్షిణాఫ్రికాలో వర్ణదురభిమానాన్ని ఎదుర్కొనటానికి గాంధిజీచేసిన కృషిని వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధ టూరిజం శాఖ వారు తయారు చేసిన తోలుబొమ్మలాటకు కేంద్ర మంత్రి డా: కె. ఎల్. రావు గాంధి ప్రర్వతం మీద నిన్న రాత్రి ప్రారంభోత్సవం చేశారు. సుమారు గంటన్నర కాలం పట్టే యీ ప్రదర్శనం గాంధి వర్షతంపై 11వ తేదీ వరకు నిర్వహింపబడు తుంది.

అత్యంత ఆకర్షనీయంగా ప్రదర్శింపబడ్డ యీతోలుబొమ్మలాటమద్రాసులోని సెంట్రల్ లెదర్ ఇన్‌స్టిట్యూట్ తయారు చేసిన తోలుబొమ్మలతో నిర్మింపబడింది. ఈ ప్రదర్శనం గాంధి శతజయంతి ఉత్సవ సందర్భంలో ఢిల్లీలో ఏర్పాటు చేయబడ్డ గాంధి దర్శన్‌కు ప్రప్రథమంగా తయారు చేయబడింది.

ప్రముఖ రచయిత శ్రీ ఆరుద్ర రచించిన యితి వృత్తానికి ప్రఖ్యాత గాయకులు శ్రీ మంటంపల వేంకటేశ్వరరావు సంగీతాన్ని సమకూర్చారు.

గాంధి పర్వతంపై జరిగిన ప్రదర్శనకు ముందు గాంధి పర్వత సంఘ కార్యదర్శి శ్రీ మల్లాది ఫణిభూషణరావు స్వాగతం పలికారు సమాచారశాఖాధికారి శ్రీ నందూరి నారాయణరావు తోలుబొమ్మలాట ప్రాముఖ్యాన్ని వివరించారు. అసిస్టెంటు డైరెక్టరు శ్రీపర్వతాల రావు వందన సమర్పణ చేశారు.

అరుణోదయ కల్చరల్ అసోసియేషన్

విజయవాడ, నవంబర్ 6 : ఇక్కడ గాంధి నగరంలో అరుణోదయ కల్చరల్ అసోసియేషన్‌కు శ్రీ సుంకర కనకారావు ప్రారంభోత్సవం చేశారు.

అరిత కళలను ప్రచారం చేసి యువజనులలో జాతీయ భావాన్ని, క్రమశిక్షణతో దేశసేవ సమాజానికి అవసరమైన సభ్యులు సేవ చేయాలనే భావాన్ని కలుగజేయటమే ఈ సంఘ లక్ష్యమని శ్రీ కనకారావు వివరించారు. శ్రీ ఇంటూరి నాగయ్యకూడా ప్రసంగించారు.

శ్రీ సుంకర కనకారావు (గౌరవ అధ్యక్షులు), బి. చక్రపాణి (అధ్యక్షులు), కె. ఎస్. చక్రధర్, పి. సుందరసింగ్, ఎ. ఆర్. ప్రసాద్ (ఉపాధ్యక్షులు), ఎస్.సి. ప్రసాద్ (ప్రధాన కార్యదర్శి), కె. ఎస్. బలం (సంయుక్త కార్యదర్శి), పి. వి. కృష్ణకుమార్ (కోశాధికారి) గా ఎన్నికయినారు.

శ్రీయుతులు ఎ. ఆర్. మోహన్, వి. రామబాబు, డి.ఆర్.ఎస్. అప్పారావు, సి. పూర్ణ, పి. స్టాన్లి, వి. రమణ, ఎస్. జనార్దనరావు, ఎస్. కరీం బాషా, పి. శ్రీధర్‌గారలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

పొదుపు ఉద్యమం ద్వారా సమాజ అభివృద్ధికార్యక్రమం

కృష్ణమూర్తినాయుడు ఉద్బోధ

విజయవాడ, నవంబరు 6 : వ్యక్తులు స్వలాభానికి మాత్రమే కాక దేశాభివృద్ధితో సమాజ అభివృద్ధి సాధించటానికి చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని పాటించాలని రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు సభ్యులకడ్డ ఉద్బోధించారు.

చిన్న మొత్తాల సేవింగ్సు బ్యాంకుఅకౌంటు వల్ల ప్రజలు ప్రభుత్వానికి భిక్షం గాని విరాళంగాని యివ్వటం లేదని తమ భవిష్యత్ అవసరాలు తీరటానికి యిచ్చుటే నని వడ్డీతో సహా ఆదా చేసుకుంటున్నారని అంతే కాక ప్రభుత్వానికి పెట్టుబడి పెట్టి ధనార్జన కూడా చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం చక్రవడ్డీ చెల్లించ గలదని శ్రీ కృష్ణమూర్తి నాయుడు వివరం చేశారు.

మన దేశంలో 22 సంవత్సరాల క్రితం రెండవ ప్రపంచ యుద్ధ సంగ్రామ సమయంలో పొదుపు ఉద్యమం ప్రారంభమయిందన్నారు. మొదటి సంవత్సర ప్రణాళికా కాలంలో 250 కోట్లు రెండవ సంవత్సర ప్రణాళికా కాలంలో 500 కోట్లు, 3వ సంవత్సర ప్రణాళికా కాలంలో 500 కోట్లరూపాయలు యీ పొదుపు ఉద్యమం ద్వారా సాధించామన్నారు. నాల్గవ సంవత్సర ప్రణాళికా కాలంలో 750 కోట్ల రూపాయిలు సాధించగలమని భావించబడుతుందని ఆయన వివరించారు.

చిన్న సాయంత్రం స్థానిక ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల ఆవరణలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ వక్తోత్సవం జరిగింది. ఉత్సవ సభకు కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి, ప్రఖ్యాత సినీ నటులు, ఆంధ్రప్రదేశ్ చిన్న మొత్తాలపొదుపు శాఖ సలహా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. టి. రామారావు కాళ్ళ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ రంగనాథరావు పొదుపు ఉద్యమ ప్రాముఖ్యాన్ని వివరించారు.

శ్రీ ఎస్. టి. రామారావు తమ ప్రసంగంలో జీవితాన్ని అదుపు చేయటంతోటే పొదుపు ప్రారంభ మవుతుందన్నారు. జీవిత కోరికలను అదుపులో పెట్టుకోటానికి కళ ఎక్కువగా దోహదం చేస్తుందని కళ కళ కోసం కాక సమాజ శ్రేయస్సు కోసమే కాబట్టి యీ పొదుపు ఉద్యమం ద్వారా ప్రజాసేవ దేశాభివృద్ధి సాధించటానికి ఈపొదుపు ఉద్యమంలో ప్రవేశించామన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వెంకటస్వామి వందన సమర్పణ చేశారు.

—:o:—

తాడికొండలో పశువుల ఆసుపత్రి

కొత్త భవనం విషయమై సమితి నిర్ణయం

తాడికొండ, నవంబరు 6 : తాడికొండ సమితి సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షులు పాదిలి అప్పారావు అధ్యక్షతన జరిగింది. తాడికొండ గ్రామంలో కీ. శే. ఎర్రమనేని లింగయ్య ధర్మసంస్థ వారు సుమారు రు. 40 వేలతో నిర్మించిన పశువుల ఆస్పత్రి భవనంలో ప్రభుత్వ పశువుల వైద్యశాలను ఏర్పాటు చేయుటకు, సమితి ఆదీనంలో తాడికొండలో నున్న పశువుల ఆస్పత్రిని మందడంలోని వైద్యశాలకు మార్చి అభివృద్ధి చేయుటకు, అమరావతిలోని పశువుల వైద్యశాలను ధరణికోటలో నూతనముగా నిర్మించిన భవనములోకి మార్చుటకు అనుమతించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. సమితి సాధారణ నిధుల నుండి రు. 25 వేలు కేటాయించి నస్యరక్షణ మందులను లాభస్థులు లేని పశువులకు అమ్ముటకు తీర్మానించారు. లోగడ మంగళగిరి సమితి నుండి తాడికొండ సమితికి మార్చబడిన పనులోలు, మందడం, పెమ్మాపురం, వెలగపూడి గ్రామాలను తిరిగి మంగళగిరి సమితిలో చేర్చుటకు ప్రభుత్వ ఉత్తరువు ననుసరించి తీర్మానమును వోటింగుకు పెట్టగా మంగళగిరి సమితిలో పై 4 గ్రామాలను చేర్చుటకు వ్యతిరేకంగా 17 వోట్లు, అనుకూలంగా 10 వోట్లు వచ్చినవి. తటస్థులుగా 7 గురు సభ్యులు ఎటూ వోటు చేయలేదు.

70—71 లో అధిక రాబడి నిచ్చు పని, సున్నా వడ్డీ రకములకు అధిక ఆహారోత్పత్తి కార్యక్రమం క్రింద 1335 ఎకరములు కేటాయించబడినవి. బి.డి.ఒ. శ్రీ జి. గంగారావు ఎజెండాలోని అంశములను వివరించారు.

—:o:—

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

ఏలూరు, నవంబరు 6 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ నెల 12వ తేదీ ఉదయం హైదరాబాద్ నుండి విమానంలో వచ్చి, వెంటనే ఏలూరు వస్తారు. ఏలూరు నుండి సాయంత్రం బయలుదేరి సాయంకాలం నిడదవోలు బహిరంగ సభలో ఉపన్యసించి, రాత్రికి కొవ్వూరులో బసచేస్తారు. 24 ఉదయం కొవ్వూరు నుండి పట్టిసీమ వెళ్లి అక్కడ కీలాయలో లక్ష్య బిల్వల పత్రులతో పాల్గొని, రాత్రికి తిరిగి హైదరాబాద్ వెళ్లనున్నారని జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాబీజీ తెలియచేస్తున్నారు. (స్వ. వి)

విద్యుచ్ఛక్తి కొరత తీరకపోతే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అసాధ్యం

'టెక్నికల్ క్లబ్' సమావేశంలో

డా॥ కె. ఎల్. రావు ఉద్ఘాటన

విజయవాడ, నవంబరు 6: ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరత తీరితేగాని రాష్ట్ర అభివృద్ధి సాధ్యంకాదని కేంద్ర ఒడ విద్యుత్‌శాఖ మంత్రి డా: కె. ఎల్. రావు వేడిక్కడ స్పష్టం చేశారు.

ఈ కొరత చేతనే విద్యుచ్ఛక్తి సరఫరా రేటు మన రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కన్నింటికన్నా ఎక్కువగా వున్నదని, ఎక్కువగా వుండటం చేతనే పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయక అభివృద్ధి కుంటు పడుతోందని డా: రావు పేర్కొన్నారు.

మన రాష్ట్ర అవసరాలకు 1500మెగావాట్లు విద్యుచ్ఛక్తి అవసరమని ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నది 600 మెగావాట్లు మాత్రమే అని నాల్గవ ప్రణాళిక అంతానికి 800 మెగావాట్లు కాగలదని భావించబడుతోందన్నారు.

కాబట్టి వాల్గవ ప్రణాళిక పూర్తి అయేసరికి మనరాష్ట్ర అవసరానికి కావలసినంత విద్యుచ్ఛక్తిలో సగం మాత్రమే మనఉత్పత్తి చేసుకోగలమని డా: రావు వివరించారు.

విద్యుచ్ఛక్తి కొరత తీరితే తప్ప మన రాష్ట్రం అభివృద్ధి సాధించ లేదని మన పాలకులు, ప్రముఖులు, సాంకేతిక నిపుణులు గుర్తించాలని డా: రావు విజ్ఞప్తి చేశారు.

ప్రపంచం సాంకేతిక రంగంలో పెద్దగా పురోగమిస్తున్నదని, అందువల్ల మనదేశంలోని సాంకేతిక నిపుణులు కూడా పెద్దగా ఆలోచనచేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుభవాన్ని సాధించుకొని మన ప్రాజెక్టులను నిర్వహించాలని డా: రావు సూచించారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాజెక్టులు అతితక్కువ ఖర్చుతో నిర్వహించగలమని ప్రకటించి యీ విషయాన్ని అమెరికా, రష్యా, కెనడా, ఫ్రాన్సువంటి దేశాలు ఏలా నిరూపించాయో వివరించారు.

స్థానిక టెక్నికల్ క్లబ్ సమావేశంలో ఇవ్వ సాయంత్రం డా: రావు ప్రసంగించారు. సూపరింటెండింగ్ ఇంజనీయరు శ్రీ ఎ. వి. రావు రావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. సత్యనారాయణమూర్తి వందనసమర్పణ చేశారు.

—:o:—

రేపల్లె-నిజాంపట్నం రోడ్డు వంతెన

చేనేత సహకారశాఖమంత్రిచే ప్రారంభోత్సవ

రేపల్లె, నవంబరు 6 : రేపల్లె—నిజాంపట్నం రోడ్డులో కల రేపునకు వంతెనను రోడ్లు మరియు భవనముల శాఖవారు నిర్మించారు. దానికి చేనేత, సహకార శాఖల మంత్రి శ్రీ ఆవగాని భగవంతరావు ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ యడం చెన్నయ్య (ఎం. ఎల్ ఏ.) అధ్యక్షత వహించారు ఆహూతులకు రేపల్లె పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ మైనేని రాజగోపాలరావు స్వాగతం చెప్పారు. (స్వ. వి)

రేపల్లెలో రహదారి బంగళాకు ప్రారంభోత్సవ

రేపల్లె, నవంబరు 6 : రేపల్లెలో క్రొత్తగా విస్తరించి నిర్మించిన రహదారి బంగళాకు సహకార, పంచదార, చేనేత శాఖల మంత్రి శ్రీ ఆవగాని భగవంతరావు ప్రారంభోత్సవం చేశారు. సభకు రేపల్లె మునిసిపల్ అధ్యక్షులు డాక్టరు మైనేని సీతారామయ్య అధ్యక్షత వహించారు. ఆతేపల్లి పంచాయితీ సర్పంచ్ శ్రీ పూసపాటి రామయ్య ఆహూతులకు స్వాగతం చెప్పారు. శ్రీ యడం చెన్నయ్య ఎం. ఎల్. ఎ. ప్రసంగించారు. రేపల్లె పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ మైనేని రాజగోపాలరావు ఉపన్యసించారు. (స్వ. వి)

రేపల్లె తాలూకాలో మురుగు కాల్వలు

మరమ్మతు కు సం విజ్ఞప్తి

రేపల్లె, నవంబరు 6 : రేపల్లె సమితి అధ్యక్షులు శ్రీ మైనేని రాజగోపాలరావు, పల్లెపట్ల సమితి అధ్యక్షులు శ్రీ తుంగల రాధాకృష్ణమూర్తి యిచ్చిన సంయుక్త ప్రకటన గావిస్తున్నారు.:

రేపల్లె తాలూకాలోని మురుగు కాలువలు, మెయిను పంటకాలువలు ఆచేత సంవత్సరాలుగా మరమ్మతులు లేక, పంట భూములు ముంపు ప్రమాదమునకు తరచుగా గురి అగుచున్నవి. దానికితోడు రేపల్లె, పల్లెపట్ల సమితి యేరియాలోని రోడ్డువసులు, మురుగుకాల్వ పనులు నిలబడి పోయియున్నవి. ప్రతి సంవత్సరము ఇచ్చునున్న దాళవా ఈ సంవత్సరము కూడ ఇచ్చినచో పంటగు నీటి వధకము అవుల జరుగక భూములు చెడిపోవునే భయము వెలిబుచ్చుచు, రైతులు ఆందోళనకు గురియగుచున్నారు. మరియు గతములో తుపానులకు అని రకములవారులుదెబ్బతినప్పటి దాళవా మూలంగా గత సంవత్సరంలో భరిగే పను ఖాలవు, డ్రెయిన్సు, రోడ్డు మరమ్మతు కార్యక్రమములు పూర్తిగాక గ్రాంట్లు మురిగిపోయినవి. రేపల్లె పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ రాజగోపాలరావు, డిప్యూటీ ఎం. ఎల్. ఏ. శ్రీ చెన్నయ్య, మంత్రి శ్రీ భగవంతరావు ద్వార మంత్రి శ్రీ నారపరెడ్డిని కలుసుకొని దాళవాసాగు ఈ సంవత్సరమునకు ఆపుజేసి, తగిన గ్రాంట్లను మంజూరు చేయుచూ, ఆగిపోయిన అన్ని డిపార్టుమెంటుల కార్యక్రమములను పూర్తి చేయవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నారు. వారు ఈ సంవత్సరమునకు దాళవా సాగు ఆపి, అన్ని మరమ్మ

పంజాబ్‌లో మిశ్రమ ప్రభుత్వం

సంత్ అకాలీలతో కలసి ఏర్పాటుకై రాష్ట్ర కొత్త కాంగ్రెసుయత్నం: ప్రధానికి విజ్ఞప్తి

చండీఘర్, నవంబరు 6 :

పంజాబ్‌లో కొత్త కాంగ్రెసు సంత్ అకాలీదళ్‌తో కలసి మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి ప్రధాన మంత్రి అనుమతించాలని రాష్ట్ర కొత్త కాంగ్రెసు శాసనసభా పక్షం నాయకుడు మేజర్ హరిందర్‌సింగ్ నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రధానమంత్రి శ్రీమతిఇందిరాగాంధిని కలుసుకుని చర్చించిన తర్వాత శ్రీ హరిందర్ సింగ్ పత్రికలవారితో మాట్లాడుతూ నేటి ఉదయం రాష్ట్ర కొత్తకాంగ్రెసు శాసన సభాపార్టీ సమావేశం జరిగిందని, సంత్‌అకాలీ దళ్‌తో కలసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఏకాభిప్రాయం ఈ సమావేశంలో వెల్లడైనదని, ఈ విషయమై ప్రధాన మంత్రితో చర్చించడానికి పార్టీ తనకు అధికార మిచ్చినదని చెప్పారు.

సంత్‌అకాలీలతో కొత్తకాంగ్రెసు గౌరవ ప్రదమైన పద్ధతిలో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించగలదని, అయితే మంత్రి పదవుల కోసం భిక్షాపాత్రతో తాము సంత్ అకాలీలవద్దకు వెళ్ళబోమని ఆయన తెలిపారు.

నేటి ఉదయం సమావేశానికి తమ పార్టీ శాసన సభ్యులు మొత్తం 28 మందిలోను 22 మంది హాజరైనారని సంత్ అకాలీలతో చేతులుకలపడానికి తాను వ్యతిరేకిస్తున్నాన కొంతమందికి దురభిప్రాయం కలదని పార్టీ ఏకగ్రీవంగా కోరితే తాను దానికి బద్ధుడుగా వుంటానని శ్రీ సింగ్ ప్రకటించారు.

పత్రికలవారు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకోగా, మిశ్రమ మంత్రివర్గం సమస్యపై రాష్ట్ర పార్టీ ప్రకటించిన అభిప్రాయాన్ని తాను పరిశీలించగలనని చెప్పారు. ఈ సమస్యపై తనతో వివరంగా చర్చించడానికి ఢిల్లీ రావలసిందిగా శ్రీమతిగాంధి, శ్రీ హరిందర్‌సింగ్‌ను కోరారు.

పంజాబ్ కాంగ్రెసు వాదులు పెక్కుమంది తనను కలుసుకున్నారని, పలువురు పలురకాలుగా తనతో చెప్పారని, అయితే ప్రజాస్వామ్య పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజమేనని ఆమె చెప్పారు.

కొత్త కాంగ్రెసు పార్టీ ప్రస్తుతం సంత్ అకాలీ మంత్రి వర్గాన్ని బయట నుండి బలపరుస్తున్నది. ఇప్పుడు మంత్రివర్గంలో ప్రవేశించాలని యోచిస్తున్నది.

ఆంధ్ర బియ్యంకు విదేశీ మార్కెటు

కె. రోశయ్య ప్రకటన

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, నవంబర్ 6: ఆంధ్ర బియ్యానికి ఒకప్పుడు మద్రాసు, మైసూరు, కేరళలోను పశ్చిమబెంగాల్, బీహార్ గుజరాత్‌లోను మంచి మార్కెట్ ఉండేదని శాసన మండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనలో పేర్కొంటున్నారు. మైసూరు, మద్రాసులు మిగులు రాష్ట్రాలయినాయి. కేరళలో కొద్ది గిరాకి ఉంది. అందువల్ల రైతుల వద్ద గల మిగులు ధాన్యాన్ని మిల్లరులు కొనలేక పోతున్నారని ఆయన అన్నారు.

కొత్త పంట రావడంలో పరిస్థితి కొంత తీవ్రమైందన్నారు. ఆహార ధాన్యాల వాణిజ్యం సంస్థ వారు ధాన్యం కొనుగోలుకు సంసిద్ధతను వ్యక్తపరచారు. ఎంత ధాన్యం కొంటారు ఏమి చేస్తారు అని ఆయన ప్రశ్నించారు.

వారి కొనుగోలు కూడా తాత్కాలిక ఏర్పాటేనన్నారు. అందువల్ల ఆంధ్రబియ్యానికి విదేశీ మార్కెటును అన్వేషించవలసి ఉందన్నారు.

—:o:—

కాకినాడలో పట్టపగలు యువతి హత్య

కాకినాడ, నవంబరు 6: ద్వారంపూడి పాప అనే 25 ఏళ్ళ యువతిని నిన్న సాయంకాలం 5 గంటల ప్రాంతంలో ఆమె సైకిలుకిక్కాలో అమ్యతావురం వెడుతూవుండగా గాంధినగరం లోని ఫ్యూఆర్‌కాల్ ఆఫీసు వద్ద ఒక వ్యక్తి ఆమెను రిక్షాలోనుంచి బయటకు లాగి కత్తితో మెదమీద, నీవుమీద పొడిచి హత్యచేశాడు.

అక్కడ దగ్గరలో కొట్లమీద, ఆఫీసుల వద్ద వున్న జనం అతణ్ణి కత్తితో నవో పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అతనిని అరెస్టు చేసి భారత శిక్షాస్మృతి 302 సెక్షను క్రింద కేసునమోదు చేశారు.

పోలీసు డెప్టీసూపరింటెండెంటు శ్రీ రామయ్య కేసును దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు జరిపిన పంచాయితీలో ఆమె తన ఉంపుడు కత్తెఅనీ, తనను మోసం చేసిందనీ, అందుకని పొడిచివేసినట్లు హంతకుడుగా అనుమానింపబడిన కె. నూర్యారావు అనే వ్యక్తి తెలియ లేశాడు.

హత్య కావింపబడిన ఆమె భౌతిక కార్యాన్ని శవ పరీక్ష నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపించారు. (స్వ.వి.)

భారత విమానయాన సర్వీసులు కొన్ని రద్దు

సిబ్బంది ఆందోళనఫలితంగా

బొంబాయి, నవంబరు 6: భారతవిమానయాన సంస్థ ఎయిర్ యిండియా వారు క్యాబిన్ సిబ్బంది బోనస్ పెంపుదలకు చేస్తూవున్న ఆందోళన దృష్ట్యా చాలా మార్గాలలో తమ విమాన ప్రయాణాలను రద్దు చేస్తున్నట్లు నేటి రాత్రి ప్రకటించారు. క్యాబిన్ సిబ్బంది వారు ఎక్కువ బోనస్‌కై ఆందోళన చేస్తున్నారు. విమానయాన సర్వీసులలో యీ ప్రకటన వెలువడిన క్షణం నుంచి చాలా సర్వీసులు రద్దు అవుతాయి. అమెరికాభారత్, భారత్ అమెరికా ప్రయాణాలు మాత్రం రోజూ వుంటాయి. హాంగ్‌కాంగ్‌కు వారానికో సారి మాత్రం ప్రయాణాలకాలుంటాయి.

బోనస్ తగాదా విషయంలో రాజీ చర్చలకు యూనియన్ ప్రతినిధులు పోటరు కాలేదు. కనుక వివాదాన్ని పరిష్కర్తల్యానికి నివేదించమని ప్రభుత్వాన్ని విమాన యాన సంస్థ వారు కోరారు.

నిరసన తెలిపే బ్యాడ్జీలను ధరించి పనిలోకి వచ్చిన 15 మంది ఎయిర్ హోస్టస్‌లను నేడు అధికారులు తిరిగి పంపించేశారు.

—:o:—

గురుమ కొండలో రెండు వర్గాల సంఘర్షణ

ఇద్దరి మృతి

(ఆంధ్రపత్రికకు ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6 : గత బుధవారంనాడు కర్నూలు జిల్లా గురుమకొండ గ్రామంలో రెండువర్గాల మధ్య జరిగిన సంఘర్షణలో ఇద్దరు వ్యక్తులు మరణించారని, మరి 7 గురు గాయపడ్డారని నేడిక్కడకు అందిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇద్దరు బాలుర మధ్య తగాదా ఈ సంఘర్షణకు దారితీసినట్టు తెలుస్తున్నది. మొన్నటి గ్రామ పంచాయతీ ఎన్నికల దగ్గరనుంచి ఈ రెండువర్గాల మధ్య బేదాభిప్రాయాలుకలవని తెలుస్తున్నది.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

—:o:—

ములుగులో నక్సలైట్ అరెస్టు

(ఆంధ్రపత్రికకు ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6: భాస్కర రెడ్డి దళానికి చెందిన జగన్నాథం అనే పేరెడ్డి వెంకటయ్యను పోలీసులు నిన్న ములుగులో అరెస్టు చేసినట్టు నేడిక్కడకు అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

యు.పి.లో ఎస్.ఎస్.పి. రెండుగా చీలిపోయే సూచన

అసంతృప్తివర్గంచే కొత్తనాయకునిఎన్నికకు సన్నాహాలు: జాతీయ పార్టీకి హెచ్చరిక

లక్నో, నవంబర్ 6 : ఉత్తరప్రదేశ్ ఎస్.ఎస్.పి. పార్టీలో అసంతృప్తి వర్గానికి చెందిన 20 మంది శాసనసభ్యులు నిన్న సమావేశమై, దళ్ ప్రభుత్వంలో పార్టీ చేరడాన్ని గురించి తమ అభిప్రాయాన్ని పార్టీ జాతీయ నాయకులకు ఈ నెల 8వ తేదీన వివరించాలని నిశ్చయించారు. శ్రీ జార్జి ఫెర్నాండెస్, శ్రీఎస్. ఎం. జోషి, శ్రీ మధులిమాయే ప్రభృతులను యీ శాసనసభ్యులు కలిసికొంటారు.

ఎస్. ఎస్. పి. శాసనసభ్యుడు శ్రీ మంజూర్ అహ్మద్ పత్రికలవారితో మాట్లాడుతూ, దళ్ ప్రభుత్వములో చేరడం పార్టీ పోస్టుపూర్ తీర్మానానికి విరుద్ధమన్నారు.

జాతీయ పార్టీ నాయకుల నిర్ణయానికి తాము యీ నెల 17వ తేదీ వరకు చూడగలమనీ, మంత్రివర్గంనుంచి వైదొలగాలని శ్రీ జైస్వాల్‌ను కోరుతూ యీ తేదీలోగా పార్టీ నిర్ణయమేదీ తీసుకొనకపోతే, అప్పుడు తాము సమావేశమై, శ్రీ జైస్వాల్ స్థానే కొత్త నాయకుని ఎన్నుకొనగలమనీ ఆయన తెలిపారు.

ఆమోదించబడిన కనీస కార్యక్రమాన్ని అమలు చేయగలమని ప్రభుత్వం ప్రకటించిన తరువాతనే మంత్రివర్గంలో చేరాలని పార్టీ నిర్ణయించినదనీ, కాని అలాంటి ప్రకటన వెలువడకుండానే పార్టీ మంత్రివర్గంలో చేరిందనీ ఆయన అన్నారు.

ఇలా ఉండగా ఎస్. ఎస్. పి. యు. పి. పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు శ్రీ ప్రభు నారాయన్‌సింగ్ ఒక ప్రకటన చేస్తూ, శ్రీ జైస్వాల్ రాష్ట్ర శాసనసభాపార్టీ నాయకులనీ, మంత్రివర్గంలో చేరాలన్న ఆయన నిర్ణయం సమంజసమైనదేనీఅన్నారు. శ్రీఅహ్మద్ వాదనకు బలం చేరనీ, ఆ లు న తో ఎంతమంది ఉన్నారో కొద్ది రోజులలో తెలియగలదనీ కూడా అన్నారు.

అక్టోబరు 25న ఏలూరులో స్థానిక తెనుగు దర్బార్ ఆధ్వర్యమున దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ప్రముఖ రంగస్థల నటుడు శ్రీ మణ్ణుమళి ఆంజనేయ రాజుమనన్మానించి పొత్తికాభిషేకంచేశారు. మధ్యనున్నవారు సభానంధాత శ్రీ కురెళ్ల లక్ష్మణరావు

సిద్ధిపేటలో విద్యార్థులచే కొత్త కాంగ్రెస్ జీపు ధ్వంసం

జైపాల్ రెడ్డి ప్రకటన: మల్లిఖార్జున్ నాయకత్వాన దౌర్జన్యకాండ జరిగినటువెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6 : సుమారు రెండువందలమంది విద్యార్థులు సిద్ధిపేట నియోజకవర్గం వెలువలనుంచి నేటి ఉదయం ఊరేగింపుగా వచ్చి కాంగ్రెస్ బ్యానర్లను, పతాకాలను చించివేసి, కొత్త కాంగ్రెస్‌కు చెందిన ఒక జీపును పాడుచేశారని, పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో విద్యార్థి నాయకుడు శ్రీ మల్లిఖార్జున్ ఈ విద్యార్థులకు నాయకత్వం వహించారని ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు.

సిద్ధిపేట ఉప ఎన్నికలో కొత్త కాంగ్రెస్ అభ్యర్థిని వోటర్లు విశేషంగాబలపరుస్తున్నారని, ఆయన తెలిపారు. స్థానిక విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు కొత్త కాంగ్రెస్ అభ్యర్థి విజయంకోసం అహోరాత్రాలు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ పరిస్థితి చూసి సంతోషించలేకపోయిన ప్రత్యేక రాష్ట్రవాదులు కొత్త కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారోద్యమానికి అవరోధం కలిగించి, ఆయన విజయావకాశాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని శ్రీ జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

ప్రదర్శకులు దవుర్జన్యానికి పూనుకున్న సమయంలో పోలీసులు ఆ పరిసరాలలో ఎక్కడా కనిపించలేదని, తమకు సమాచారం అందిందని ఆయన తెలిపారు. ప్రత్యేకరాష్ట్రవాదులు చేసే ఇలాంటి బెదిరింపులకు కొత్త కాంగ్రెస్ కార్యకర్తలుగాని, ఆయనను బలపర్చే విద్యార్థులుగాని బెదరిపోబోరని, శ్రీ జైపాల్‌రెడ్డి పెచ్చరించారు.

—:o:—

విశాఖ ఉక్కుకర్మాగారం

డిసెంబరు ఆఖరులో శంకుస్థాపన: ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6 : విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం శంకుస్థాపన డిశంబరు ఆఖరు వారంలో, ప్రధానమంత్రిచే జరుగవచ్చునని, ముఖ్యమంత్రి శ్రీ కామ బ్రహ్మానందరెడ్డి ఇవ్వేళ పత్రికా విలేకరులకు చెప్పారు.

కర్మాగారం నిర్మాణపు పనులు జరుగుతూ, ప్రవీణుల వివేచిక కేంద్రానికి అందినదనీ, నవంబరు మధ్య ప్రాంతంలో, స్థల నిర్ణయం కాగలదనీముఖ్యమంత్రిఅన్నారు. ప్రధానమంత్రిని ఉక్కుశాఖ మంత్రిని తాను యీ సందర్భంలో ఢిల్లీలో కలుసుకొన్నామని, ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు దేశ పరిస్థితులను దృష్టిలో పెట్టి ప్రధానమంత్రి, కాంగ్రెసు అధ్యక్షులతో చర్చించామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణా గురించి ప్రస్తావన రాలేదని ఆయన అన్నారు. పాట్నాలో అందు గురించి ప్రస్తావన వచ్చినప్పుడు పరేషని అన్నారు.

—:o:—

బీర్భంది లో విద్యుద్దీపాలు

హైదరాబాద్, నవంబరు 6: బీర్భంది గ్రామంలో విద్యుద్దీపాలకు ఇన్‌పూర్ సమితి అధ్యక్షులు శ్రీ కె. నాగేశ్వరరెడ్డి ప్రారంభోత్సవం గావించారు.

వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలకు విద్యుత్‌ను వినియోగించుకోవలసిందిగా సమితి అధ్యక్షులు రైతులను కోరారు. భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు.

బి. డి. ఒ. శ్రీ బి. నరసింగరావు ప్రసంగించారు. సర్‌పంచ్ శ్రీ వి. రామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

—:o:—

గ్రామ స్వరాజ్య నిధి

కోటి రూపాయలు వసూలుకు నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 6: సంవత్సరాంతంలోగా గ్రామ స్వరాజ్య నిధికి కోటి రూపాయలు వసూలు చేయ నిర్ణయించారు. గత అక్టోబరు 2 న పై మొత్తంలో రు. 62 లక్షలు ఆచార్యవినోబాకు యివ్వడం జరిగింది. గ్రామదాన్, గ్రామస్వరాజ్యలకు ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.

ఈ రెండు కార్యక్రమాలకు ఏటా 15, 20 లక్షల రూపాయలు వెచ్చించనున్నామని సర్వోదయ నాయకుడు నిధి ప్రధాన కార్యదర్శి శ్రీ సిద్ధరాజ ధడ్ఢా పేర్కొన్నారు.

వసూలు చేయదలచిన కోటి రూపాయలను వచ్చే మూడు సంవత్సరాలలో ఖర్చు పెట్టదలచారు. రాష్ట్రంలో వసూలు చేసిన మొత్తములో 95 శాతం ఆ రాష్ట్రంలోనే వెచ్చిస్తారన్నారు.

—:o:—

బెంగాల్‌లో పి. డి. చట్టం

కలకత్తా, నవంబర్ 6 : పశ్చిమ బెంగాలులో కనీసం 3 నెలలు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంను తొలగి అమలు జరుపాలన్న సూచనను నిన్న రాష్ట్ర గవర్నర్ శ్రీ ధావన్‌లో జరిగిన చర్చల్లో 8 పార్టీల కూటమి తిరస్కరించింది.

బైలదిల్లా, హెరాస్పేటు ఇనుప గనుల వృద్ధి

భారత ఖనిజసంస్థచే బృహత్పథకం తయారీ

న్యూఢిల్లీ, నవంబరు 6 : బైలదిల్లా, బల్లారి—హెరాస్పేట ఇనుము గనులను అభివృద్ధి చేయటానికి ప్రాజెక్టుల పరిశీలనను జరిపి, ఒక బృహత్పథకాన్ని రూపొందించాలని ప్రభుత్వరంగంలో గల జాతీయ ఖనిజాల అభివృద్ధి సంస్థ నిర్ణయించింది. దేశంలోని ఉక్కు కర్మాగారాల అవసరాలు తీర్చటానికీ, ఎగుమతులు చేయటానికీ నిధులు అందుబాటులో ఉన్నప్పుడల్లా కొత్త కొత్త గనులు త్రవ్వటానికి యీ బృహత్పథకాలు సహాయకారిగా ఉండగలవని భావిస్తున్నారు.

ఇటీవల ఒక పరిశీలక బృందం ఇనుము ఉత్పత్తి చేసే యితర దేశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించి వచ్చింది. ఇనుము గనుల ప్రాంతాలన్నింటిని కలిపి ఒకే ఇనుము కూడలిగా రూపొందించింది. పరుకును నౌకలో ఎక్కించేందుకు రేవులకు రవాణా సౌకర్యాలు కల్పించటం ద్వారా ఇనుము ఉత్పత్తిని ప్రోత్సహించినట్లు వీరు తెలుసుకున్నారు.

భారతదేశంలో ఇకపై జరిపే పరిశీలనలు పై పద్ధతిలోనే జరుగుతాయి.

ఇది ఇలా ఉండగా రెండు పెద్ద ముడి ఇనుము కర్మాగారాలను ఏర్పాటుచేయాలని భారత సంస్థ ప్రయత్నాలు చేస్తున్నది. వీటిలో ఒకటి బైలదిల్లాలో రెండవది డోనిమలైలో ఏర్పాటు కాగలవు. ఇవిగాక ముడి ఇనుమును ఉండలుగా చేసే రెండు కర్మాగారాలు పై రెండు ప్రదేశాలలోనూ ఏర్పాటు కాగలవు. ఈ కర్మాగారాల స్థాపనకు పది సంవత్సరాల కాలంలో యీ సంస్థకు సుమారు 300 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి.

ఈ కర్మాగారాల ఏర్పాటులో సహకరించటానికి జపాన్‌కు చెందిన ఉక్కు కర్మాగారాలు సిద్ధపడ్డాయి.

రాజనారాయణ్ ఉపవాస విరమణ

లక్నో, నవంబరు 6 : సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రాజనారాయన్ (ఎం. పి.) తన 24గంటల ఉపవాసాన్ని నేడు విరమించారు. ఎస్. వి. డి. మంత్రి గిరిధర లాల్ గ్లాసెడునిమ్మరసం అందించారు. టి ఎస్. సింగ్ నాయకత్వాన కొత్తగా ఏర్పడిన ఎస్. వి. డి. ప్రభుత్వంలో కృతనిశ్చయత, సామర్థ్యం పెంపొందేట్లు చేయాలని ఉద్దేశ్యంతో మొన్న ఆయన ఈ ఉపవాసం ప్రారంభించారు.

ఉపవాసం ప్రారంభించే ముందు ముఖ్య మంత్రి శ్రీ టి. ఎస్. సింగ్‌కు, బి. కె. డి. నాయకుడు చరన్‌సింగ్‌కు, సంస్థా కాంగ్రెస్ నాయకుడు సి. బి. గుప్తాకు ఎస్. వి. డి. ప్రభుత్వం జయప్రదం కావాలని కోరుతూ శ్రీ రాజనారాయన్ లేఖలు వ్రాశారు.

భారత్, టర్కీల మధ్య వాణిజ్య ఒప్పందం

త్వరలో ఢిల్లీలో సంతకాలు

అంకారా, నవంబరు 6 : భారత్, టర్కీల మధ్య వాణిజ్య సంబంధాలు గురించి రెండు దేశాల విదేశాంగ మంత్రులు నిన్న ఇక్కడ సంభాషణలు జరిపారు.

ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక,సాంస్కృతిక సంబంధాలపై రెండు దేశాల మధ్యను అధికారులు స్థాయిలో చర్చలు జరగాలని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, టర్కీ విదేశాంగమంత్రి శ్రీ కాగ్లియాంగిల్‌లు అంగీకరించారు.

టర్కీ ప్రతినిధివర్గం భారత్ వచ్చిన తరువాత వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని అధికార వర్గాలవారు తెలియజేశారు.

అగ్ని ప్రమాదంలో 17 మంది వృద్ధుల మృతి

మాంట్రియేల్, నవంబరు 6 : ఈ పట్టణ శివార్లలో గల ఒక వృద్ధుల మందిరంలో నేటి తెల్లవారు జామున అగ్ని ప్రమాదంసంభవించి 17 మంది వృద్ధులు మరణించారు.

ఆకాశవాణి

ఆదివారం, నవంబరు 8

హైదరాబాద్ —ఎ

(405.4 మీ)

ఉ:—6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 వార్తలు 7.40 సూక్తి ముక్తావళి 7.50 జపతపాల 8.30 చిత్రసీమ 9.00 వేణు శ్రీరాగాలు.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.00 పాటలు 2.15 బాలవినోదం 3.00 ఉర్దూవాణి వలె.

సా:—5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గీతసీమలు 7.15 తెలుగు పాట 7.30 పిరుకోరివ పాటలు 8.00 వార్తలు 8.10 ఈమానవుపాట 8.15 పాటకి 8.45 వాద్య సంగీతం 9.15రాగం, తానం, పల్లవి 10.00 ధ్యానగీతి 10.35 జనగణమన.

హైదరాబాద్ —బి

(217.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45 సుగంధసంగీత 7.00 బిస్మిల్లాఖాన్ : సెహనాయ్

మ:—2.00 చిత్రపటే సే 2.20 సుగంధసంగీత 2.55 విరామ సంగీతం.

రా:—7.00 యువభారతి 8.00 సర్గం 8.30 హిందూస్థానీ సంగీతం 9.00 చిత్రపటే సే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 పాలం పనులు 7.15 సంగీత శిక్షణ 7.30 లయవిన్యాసం 8.30 బొమ్మరిల్లు.

మ:—11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికులకార్యక్రమము 1.00 రంగవల్లి 1.4 పసిడి పంటలు 2.01 క్లారినెట్ 3.00 గణపతి (నాటిక)

సా:—5.30 చెంబై వైద్యనాథ భాగవతార్ 5.55 స్థానిక ప్రకటనలు 6.15 దేశింగరాజుకథ 6.25 వ్యవసాయదారులకు 6.30 దేశింగరాజుకథ 7.15 పంటపీసులు 7.45 యువభారతి 8.15 గజెటెడ్ ఆఫీసర్ భార్య (నాటిక) 9.15 రాగం, తానం, పల్లవి 10.00 హైదరాబాద్‌వతె 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.45సంగీతామృతం 7.30 వయొలిన్ 9.15 చిత్తరంగం 9.30 గాత్రం 10.00 ఎస్. ఎం. నారాయణన్ 10.30 హిందూస్థానీ సంగీతం.

మ:—12.00 గాత్రం 12.30 సూర్యకాంతి 1.00 వీణ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 3.00 చిత్రగానం 3.30 సంక్షిప్త శబ్దచిత్రం.

సా: 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.00 ఎస్. ఎం. నారాయణన్ 8.30 మెట్లపై 8.45 నిశలాం నిజముం 10.15 వాద్య సంగీతం 10.30 వీణ 11.00 జనగణమన.

లఘుపరిశ్రమలకు ముడిసరుకు పరపతి సౌకర్యాల కల్పన

ఎలాంటి వివక్ష చూపడం జరగదని కేంద్ర మంత్రి దినేష్‌సింగ్ హామీ

భువనేశ్వర్, నవంబర్ 6 : ముడిసరుకు సప్లయి, పరపతి సౌకర్యాల కల్పన విషయంలో లఘుపరిశ్రమల రంగంపై విచక్షణ చూపడం జరగదని లఘుపరిశ్రమల బోర్డుకు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి దేశీయవాణిజ్యశాఖామంత్రి శ్రీ దినేష్‌సింగ్ హామీ యిచ్చారు.

శ్రీ సింగ్ నిన్న సాయంత్రం ఇక్కడ లఘుపరిశ్రమల బోర్డు వాణిజ్య సదస్సులో చర్చను ముగిస్తూ లఘుపరిశ్రమల రంగాన్ని కృత్రిమ ప్రాపకంపై ఆధారపడే "బలహీన పైన శిశువుగా" భావించరాదన్నారు.

మనం నిర్మించ ప్రయత్నిస్తున్న సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో లఘుపరిశ్రమల రంగానికి ప్రధానపాత్ర కలదని, పెద్ద పరిశ్రమల రంగం నిర్వహణలో విలీనమయ్యే స్వావలంబనపూరితమైన పరిశ్రమగా దానిని మనం భావించాలని ఆయన అన్నారు.

చర్చ సందర్భంలో బోర్డు సభ్యులు లఘుపరిశ్రమల రంగంపై చూపబడుతున్న వివక్షత పట్ల విచారం వ్యక్తం చేశారు.

దిగుమతి చేసుకున్న ఉక్కును చౌక ధరకు సప్లయి చేయవలెనని, లఘుపరిశ్రమల రంగానికి పరపతి సౌకర్యాల కల్పనకు ప్రతి రాష్ట్రంలో కేంద్ర సంస్థలు నెలకొల్పాలని, వెన్నక బడిన ప్రాంతాలలో లఘుపరిశ్రమలను పెంపొందించాలని వారు సూచించారు.

లఘుపరిశ్రమలకు అవసరమైన నిర్వహణ పెట్టుబడి అవసరాలు తీర్చేందుకు తేలిక పరతులకు అప్పులు లభించజేసే సమస్యను తమ మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నదని శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు. అర్థికమంత్రిత్వ శాఖతో కూడా ఈ విషయమై తాను సంప్రదింపులు జరుపుతున్నానన్నారు.

గుమ్మడ గ్రామంలో 4 గురు నక్సలైట్ల అరెస్టు

(ఆంధ్రపత్రికకు ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6 : దోసవాయి పోలీస్ స్టేషన్ పరిమితిలో దోపిడీ, హత్యలు చేసిన కేసుల సందర్భంగా పరారీలో వున్న నలుగురు నక్సలైట్లను సోమవారం రాత్రి శ్రీకాకుళం జిల్లా గుమ్మడగ్రామంలో పోలీసులు జరిపిన దాడిలో అరెస్టు చేసినట్టు నేడిక్కడకు అందిన అధికార వార్తవల్ల తెలుస్తున్నది.

గాజులరేగలో 151 గృహాలు దగ్ధం

212 కుటుంబాలకు నిరాశ్రయం

విజయనగరం, నవంబరు 6 : ఇక్కడకు సమీపాన గల గాజులరేగ గ్రామంలో నవంబర్ 4 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి 151 గృహాలు దగ్ధమైనాయి. 212 కుటుంబాలు నిరాశ్రయమైనాయి.

విజయనగరం తహశీల్దార్ ఈ సమాచారం అంతగానే హుటాహుటిన గాజులరేగవెళ్ళి బాధితుల సహాయానికి ఏర్పాట్లు చేశారు. రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, జూనియర్ చేంబర్‌లు, ఇతరదాతల సహాయ కార్యక్రమానికి విరాళాలిచ్చారు.

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.ఎన్. అచంట నవంబర్ 5 న ఆ గ్రామానికి వెళ్ళి, ప్రభుత్వంనుంచి తక్షణం సగటు సహాయం అంద జేస్తామని హామీఇచ్చారు. స్వ.వి.

మంత్రి శ్రీ జె. వెంగళరావు

హైదరాబాద్, నవంబర్ 6: అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ జె. వెంగళరావు ఏడవ తేదీన నిజామాబాద్ వెడతారు.

పరీక్షలు

సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6 : ఆంధ్రప్రదేశ్ పరీక్షల సమీక్ష ఈ నెల 9 వ తేదీ నుండి జరుగుతుంది. ఈ సమీక్షలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ పరీక్షల సంచాలకులు శ్రీ ఎ. సత్యనారాయణ ఇవ్వేళ ఢిల్లీ వెళ్ళారు.

పేనా

Pennas

అంటేనే ఇండియాలోకెల్ల అతి మేలిరకం కాపీ.

ఎలాంటి మంచి రుచిని కోరేవారికి అలాంటి రుచినిచ్చే వివిధ రకాలు; ఎంత వెచ్చించగలిగినవారికి అంతకే లభ్యంకాగల ప్యాకింగ్‌లు.

కేవలం పేరుమాత్రమేకాదు. ఇండియాలో 110 సంవత్సరాలుగా సంతరించుకున్న ఖ్యాతి. నాణ్యతకు, శక్తికి, స్వచ్ఛతకు,గుబాళింపుకు కాపీ.

ఉత్పత్తిదారులు:

ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ లిమిటెడ్

కోయంబత్తూరు

స్థాపితం : 1911 ఫోన్ : 35690

తంతి : "KINGBEEDI"

ముఖ్య ప్రకటన

ప్రజలు, అభిమానులు, వ్యాపారులు, చిల్లర వ్యాపారులు గమనించగోరదగినది.

బీడీలు తయారుచేయు మూల వనువుల ఖరీదు హెచ్చిన కారణంగా కరీం బీడీలు తేది 1-11-70 నుండి క్రింద కనబరచిన ధరలకు విక్రయించబడును.

K.B. కరీం బీడీలు

500 బీడీలుగల బండిల్స్	రు.
48 బండిల్స్ బస్తా ఒకటికి	228-00
25 బీడీలుగల కట్ట ఒకటికి	0-26

గమనిక: లోగడ 480 బీడీలుగల బండిల్ తేది 1-11-70 నుండి 500 బీడీలు గల బండిల్స్‌గా కరీం బీడీలు ప్యాక్ చేయబడుచున్నవి.

లోగడ 24 బీడీలు గల కట్ట ఒకటికి యిప్పుడు 25 బీడీలు గలవిగా అమ్మకం చేయబడును.

ప్రజలు, వ్యాపారులు పైన తెలిపిన ధరలకే కొనగోరుచున్నాము.

తయారు చేయువారు

ఎ. సత్తార్ ఖాన్,

ప్రొ. పయిటర్, కరీం బీడీ ఫ్యాక్టరీ & ట్రేడ్,

55-సి, బేసిన్ బ్రిడ్జి రోడ్, మద్రాసు—21.

నకిలీలు చూసి మోసపోకండి!

Paramount

వైద్యరత్నం పి. ఎస్. వారియర్స్

ఆర్య వైద్యశాల

కొట్టక్కల్ (కేరళ రాష్ట్రం)

స్థాపితము 1902

THE ARYA VAIDYA SALA KOTTAKAL REGD. TRADE MARK

రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు హెడ్‌ఆఫీసు టెలిఫోన్స్ — కొట్టక్కల్ ఎక్స్‌టెంజి

ఆఫీసు

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. కార్తీక శు. నవమి శనివారం 1970 సం. నవంబరు 7 శనివారం సం: నవమి : రా. 3.15 ధనిష్ఠ : రా. 0.15, వర్జ్యం : తె. 4.59 మొదలు— 1970 సం. నవంబరు 8 ఆదివారం తి: దశమి: రా. 12.57, శతభిష : 8.42. శేష వర్జ్యం: ఉ. 6.29వరకు. వర్జ్యం: రా. 2.39 మొదలు 4.08 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నిరవధి యప్రియము తన మనంబునకుఁ దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. కార్తీక శు. నవమి శనివారం

వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు

—:o:—

వెనుకబడిన రాష్ట్రాలలో పరిశ్రమల అభివృద్ధి విషయమై భువనేశ్వర్‌లో జరుగుతున్న లఘు పరిశ్రమల మండలి సమావేశం ప్రారంభిస్తూ ఒరిస్సా ముఖ్యమంత్రి కొన్ని సూచనలు చేశారు. ఈ ప్రాంతాల అభివృద్ధి విషయం ఎట్లా క్లిష్టంగా తయారయిందో ఆయన ఆ సందర్భంలో వివరించారు. ప్రైవేటు పరిశ్రమల వారు వచ్చి, ఈ వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు పెట్టాలంటే, ఆ ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందేవరకు ఆ ప్రైవేటు పరిశ్రమలవారు ఉండుకు రావడానికి వెనుకాడుతున్నారు. ప్రభుత్వ రంగం ముందుకు వచ్చి, ఈ ప్రాంతాలను గురించి ఏమైనా చేస్తుందా అంటే, ఇప్పటివరకు ఏవో ఆలోచనలేతప్ప, అందుకు పథకాలు అక్కడి నుట్టు యావం దాల్చి కనిపించడం లేదు. మరి ఈ వెనుకబడిన ప్రాంతాలలో మూడి పదార్థాల కొరత ఏమన్నా ఉన్నదా అంటే అది కనిపించదు అటువంటి పదార్థాలు పుష్కలంగా ఉన్నచోట కూడా పనులు జరగడం లేదు ఇందుకు రాజకీయాల ప్రభావం ఎంతగానో ఉంటున్నదని ఒరిస్సా ముఖ్యమంత్రి ఆరోపిస్తున్నారు గాని, కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఒకే పక్షం ప్రభుత్వంలో ఉన్న సందర్భాలలో గూడా ఇది ఇట్లానే జరుగుతూ వస్తున్న సందర్భాలు ఉన్నందువల్ల ఇందులో రాజకీయాలు మొదలైన వాటికన్నా, అసలు అభివృద్ధికి సంబంధించిన ఆలోచనల లోనే లోపం ఉన్నదనే అర్థం చేసుకోవలసి వస్తున్నది.

నోరు ఉన్న రాష్ట్రాలకు కేంద్రంలో పనులు జరుగుతాయన్న విమర్శ కూడా దేశంలో వినిపిస్తుంది. అంతేగాక, సోషలిజమును గురించి మాట్లాడటం అయితే దాదాపు అన్ని పార్టీలు పెట్టుకున్నాయి గాని, ఏ పార్టీగాని దేశం సమానాభివృద్ధి విషయం పట్టించుకోవడం లేదు. ఇందుకు కారణాలు ఏమైనా కావచ్చు కాని ఈ రకమైన ఆలోచనా పద్ధతి మూలంగా అభివృద్ధి వ్యాసంగంలో కూడా అవ్యవస్థ తల ఎత్తుతున్నది దేశంలో సంపన్న రాష్ట్రాలు మరీ సంపన్నాలుగాను, అసంపన్న రాష్ట్రాలు మరీ అసంపన్నం గాను యారైరోతి న్నాయి మరి దేశం ఎజెండా యొక్క జీవన ప్రమాణాలను సమానస్థాయిగా పెంచాలనుకున్న ప్పుడు, ఈ రకమైన అభివృద్ధి ఏమి ఎనిచేస్తుంది? ఈ విషయాన్ని గూర్చి గట్టిగా మాట్లాడుతున్న ఎవరుగాని ఆలోచిస్తున్నట్లు తోచదు.

అటువంటి ఆలోచనే గట్టిగా జరుగుతూ ఉన్న పక్షంలో అభివృద్ధి కార్యక్రమ రచనా పద్ధతిలోనే మార్పులు రావలసిన అగత్యం కనిపిస్తుంది. ఇప్పుడు అనుసరించబడుతున్న అభివృద్ధి పద్ధతి మూలంగా దేశంలో ఈ రకమైన అంతు స్థితి ఏర్పడింది. దానిని తొలగిపెట్టాలి అంటే, ఆ అభివృద్ధికి సంబంధించిన ఆలోచనలలోనూ మార్పు రావాలి. అదే కనిపించడం లేదు.

ఇప్పుడు వెనుకబడిన రాష్ట్రాలలో మధ్యరకం పరిశ్రమలను, చిన్నతరహా పరిశ్రమలను నెలకొల్పాలన్న ఆలోచన ఒకటి ప్రబలం అవుతోంది. అయితే కొన్ని కొన్ని రాష్ట్రాలలో అటువంటి పరిశ్రమల స్థాపనకు గూడా అనువైన పరిస్థితులు ఉన్నట్లు కనిపించదు అందుకు తగిన అంతరంగ వ్యవస్థ ఎన్ని రాష్ట్రాలలో సంపన్నమై ఉందో! ఎరువుల ఉత్పత్తి వంటి చోట విద్యుచ్ఛక్తి చాలక ఉత్పత్తి కుంటుపడుతూ ఉన్న సందర్భాలను గురించి కనిపిస్తున్న పరిస్థితిలో, ఈ నెలకొల్పదలచుకొంటున్న పరిశ్రమల సంగతి ఎట్లా ఉంటుంది? ఈ విషయాలను ప్రణాళికా సంఘం వారు మొదలైన అభివృద్ధి భాగాధేయ నిర్ణేతలు ఎంత రకు ఆలోచించారో తెలియదుకాని కొన్ని రాష్ట్రాలలో పరిస్థితి, పరిశ్రమలకు సంబంధించినంత వరకు, ప్రణాళికా పద్ధతి అభివృద్ధిని ప్రారంభించిన నాళ్లలో ఎట్లా ఉన్నదో, ఇప్పుడు గూడ దాదాపు అదే విధంగా ఉంది.

పోతే ఇప్పుడు పెద్ద, చిన్న, మధ్యరకం పరిశ్రమల సంయోజనం పేర వెలయించబడుతున్న సిద్ధాంత ప్రపంచం మూలంగా ఈ వెనుకబడి ఉన్న రాష్ట్రాలకు మేలు ఎంతవరకు జరుగుతుంది అన్న సమయం తేటతెల్లం కావడం లేదు. ఈ చిన్నతరహా పరిశ్రమలకు పెద్ద పరిశ్రమలకు అనుసంధిక పరిశ్రమలుగా దిద్దాలన్న ఊహా పోహా అక్కడి ఉన్నట్లు కనిపిస్తున్నది. అటువంటి సందర్భంలో ఆ పెద్ద పరిశ్రమలు ఉన్న ప్రాంతాల దరిదాపులలోనే ఆ అనుసంధిక పరిశ్రమలు కూడా తలఎత్తడము విస్తరించడడము జరుగుతుంది. ఇక్కడ అందుకు అవకాశం ఏమన్నా జరుగుతుందేమో తెలియదు. అందువల్లనే వెనుకబడి ఉన్న ప్రాంతాలు తమ అభివృద్ధి విషయంలో కేంద్ర రంగం బాధ్యతను గురించి అధికంగా ఉద్ఘోషించడం జరుగుతున్నది. కేంద్ర రంగం విధానంలో సూర్పు వచ్చి, ప్రతి రాష్ట్రంలో బృహత్ పరిశ్రమలు ఏర్పడితేతప్ప, ఆ ప్రాంతాలలో అనుసంధిక పరిశ్రమలు ఏర్పడివన్న స్థితి ఒకటి ఉంది. ఇట్లా ఇది పెళ్ళికుదిరితే గాని పిచ్చి కుదరదు, పిచ్చి కుదిరితే గాని పెళ్ళి కుదరదు అన్న పద్ధతిగా పరిణమిస్తున్నది

ఇప్పుడు ఈ స్థితిని తొలగగొట్టవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వ కేంద్ర రంగ, ప్రణాళికా సంఘాల మీద ఉంది ఇచ్చట దేశంలో ఎంత ఉత్పత్తి చేయాలి, అభివృద్ధి రేటు ఏ విధంగా ఉండాలి-అన్న విషయాలనే గాకుండా, రాష్ట్రాల మధ్య అభివృద్ధి విషయంలో ఉన్న తేడాను ఎట్లా తొలగించాలి అన్న విషయానికి కూడ అత్యధిక ప్రాధాన్యం ఇవ్వవలసి ఉంటుంది. ప్రస్తుతం వెనుకబడి ఉన్న రాష్ట్రాలను త్వరితగతిని సంపన్నమై ఉన్న రాష్ట్రాల స్థాయికి ఎట్లా తీసుకొనిపోడమో ఆలోచించాలి ప్రతి ఒక్కరు ప్రపంచంలో సంపన్న అసంపన్న దేశాల మధ్య ఆర్థిక దూరంగా ఉన్న తేడాలవల్ల ప్రమాదం వస్తుందని చెప్పేవారే; అటువంటి వారు, దేశంలోనే రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య అటువంటి తేడాలే ఉన్నప్పుడు ఆ విషయాన్ని గురించి గట్టిగా ఇట్టించుకొని, అందుకు అనువైన ప్రణాళికలను ఎందుకు రచించరో అర్థంకాని విషయంగా తయారవుతున్నదని ఎవరు విమర్శించినా, అందుకు సమాధానం కనిపించడం లేదు.

—:o:—

కొత్త కాంగ్రెస్ రాజకీయ సంహాపభలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6: నవంబరు 8వ తేదీన ఉదయం 9.30 గంటలకు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఇక్కడ గాంధీ భవనంలో సమావేశమై, రాష్ట్రంలోని పరిస్థితి గురించి చర్చించనుంది. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇదే విషయాలు తెలియజేస్తారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ సభలు మొత్తం పది జరుగనున్నవి. తెండేసి జిల్లాలకు ఒక్కొక్కటి చొప్పున జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

కాంగ్రెస్ కార్యకర్తలలోను, ప్రజలలోను కాంగ్రెస్ సామ్యవాద సిద్ధాంతాల యందు చైతన్యం, ఉత్సాహం, దీక్షలను కలిగించడానికి ఇవి తోడ్పడగలవని ఆయన అన్నారు.

—:o:—

న్యూయార్క్, నవంబరు 5: దక్షిణ ఫ్రికాలోను. తదితర జాతి విచక్షణ ప్రభుత్వాలతోను అన్ని దేశాలు సంబంధాలను వెంటనే తెంచుకోవాలని సమితి సర్వ ప్రతినిధి సభలోని సాంఘిక వ్యవహారాల ఉపసంఘం విన్నతీర్మానించింది.

జాతి విచక్షణ విధానంగల దేశాలకు సమితిలో స్థానం లేదని కూడా ఈ తీర్మానం స్పష్టం చేసింది. దీనికి అనుకూలంగా 75, వ్యతిరేకంగా 12 వోట్లు, రాగా, 22 దేశాలు గైరుహాజరైనవి.

మరొక రైలు ప్రమాదం



యు. పి. లో దళితుల సమస్య నివారణ

వివిధ పార్టీల నాయకులతో ముఖ్యమంత్రి చర్చల ఫలితం: త్వరలో మంత్రివర విస్తరణ

లక్నో నవంబర్ 6

యు. పి లో కొత్తగా ఏర్పడిన సంయుక్త విధాయక్ దళానికు యీ మధ్య వచ్చిన సమస్య తొలగిపోయింది. దళితులోని వివిధ పార్టీల నాయకులకు, ముఖ్యమంత్రి శ్రీ టి ఎన్. సింగ్‌కు మధ్య నిన్న రోజంతా జరిగిన సంప్రదింపుల ఫలితంగా యీ సమస్య తొలగిపోయింది.

శ్రీ టి. ఎన్. సింగ్ నిన్న రాత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, గత రెండు మూడు రోజులుగా తమకు వేడు సంతోషదాయకంగా ఉన్నదన్నారు. దళితులోని పార్టీల నాయకులతో తమ సంప్రదింపుల అనంతరం వారిలో ఆశాభావం కలిగిందన్నారు.

ఆర్డినెన్సుల తవసంహారం, కనీస కార్యక్రమం అమలుపై బి. కె. డి. నాయకుడు శ్రీ చరన్‌సింగ్ వ్రాసిన లేఖను ప్రస్తావించి, యీ విషయాలలో తమతో శ్రీ చరన్ సింగ్‌కు, లేదా ఎస్. ఎస్. పి. నాయకుడు రాజనారాయన్‌కు గల విభేదాలన్నా శ్రీ చరన్‌సింగ్ రాజనారాయన్‌ల మధ్య ఎక్కువ విభేదాలు ఉన్నాయని శ్రీ సింగ్ చెప్పారు.

ఆర్డినెన్సులను ఉపసంహరించడానికి, కనీస కార్యక్రమం అమలుకు వెంటనే చర్యలు తీసుకోకపోతే నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించగలవని శ్రీ రాజనారాయన్ బెదరించారా అని ప్రశ్నించగా, ఆయన నుంచి ఎలాంటి బెదరింపు తమకు రాలేదని, శ్రీ రాజనారాయన్‌తో విన్న తాము జరిపిన చర్చలలో ఆయన సంతృప్తి చెందాడనే భావిస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ విషయాలపై తమ అభిప్రాయాలను తగిన సమయంలో వెల్లడించగలనని శ్రీ సింగ్ తెలిపారు.

తమకు ఉపముఖ్యమంత్రి పదవిని, హోం, సాధారణ పరిపాలనా శాఖలను ఇవ్వాలని బి.కె.డి. కోరిందా అని అడుగగా, శ్రీ చరన్‌సింగ్ ఇంతవరకు తమను అలాటి కోరిక కోరలేదని శ్రీ సింగ్ చెప్పారు.

అంతకుముందు శ్రీ రాజనారాయన్‌తోను శ్రీ టి. ఎన్. సింగ్‌తోను తాము జరిపిన చర్చలను గురించి శ్రీ చరన్‌సింగ్ మాట్లాడుతూ యీ చర్చలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు.

తమ పార్టీ శాసన సభ్యుల సమావేశంలో శ్రీ చరన్‌సింగ్ రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని వివరించారు.

త్వరలో మంత్రివర్గ విస్తరణ

తమ మంత్రివర్గ విస్తరణ త్వరలో జరుగగలదని శ్రీ సింగ్ తెలిపారు. ఇది ఒక వారం కావచ్చు, లేదా రోజులు కావచ్చు, పదిహేను రోజులు కావచ్చు. కాని యీ పని వీలైనంత త్వరలోనే జరుగుతుంది అన్నారు.

మంత్రివర్గ విస్తరణపై త్వరలో వెలువడే ప్రకటనకు మీరంతా ఆశ్చర్య పోగలరు. నేను ఏ విషయమూ రహస్యంగా ఉంచదలచుకోలేదు కాని ఊహాగానాలపై నాకు నమ్మకం లేదు అన్నారాయన.

పూర్తి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడంలో చిక్కులు ఏమైనా ఉన్నాయా అని అడుగగా, ప్రతి విషయానికి ఏవో చిక్కులుంటాయనీ, కాని ప్రతిచిక్కునూ ఒక పరిష్కారం ఉంటుందని అన్నారు.

వివిధ విషయాలపై వారి అభిప్రాయాలను తెలిసికొనడానికి, చిక్కులకు పరిష్కారాన్ని రూపొందించడానికి దళంలోని వివిధ పార్టీల నాయకులతో తాము ప్రతిరోజూ సంప్రదింపులు జరుపుతున్నామన్నారు.

తమ పాయింటు జారీచేసిన ఆర్డినెన్సులు ఏవీ ప్రజా వ్యతిరేకమైనవి కావని బి. కె. డి. భావిస్తున్నదని బి. కె. డి. అధ్యక్షుడు శ్రీ చరన్‌సింగ్ వ్రాసిన లేఖను గురించి ఒక విలేఖరి ప్రశ్నించాడు. ఈ ఆర్డినెన్సు ఉపసంహరణకు శ్రీ చరన్‌సింగ్ సమ్మతించారా అని కూడా అడిగారు.

ముఖ్యమంత్రి జవాబిస్తూ ఈ లేఖను చదివి శ్రీ చరన్‌సింగ్‌తో మాట్లాడాను. దానిలో లేవనెత్తిన ప్రతి విషయానికి సమాధానం చెప్పాను. నా జవాబులకు శ్రీ చరన్‌సింగ్ సంతృప్తి చెందారనే అనుకుంటున్నాను. ఇక ఆ లేఖకు సమాధానం ఇవ్వవలసిన అవసరం లేదు అన్నారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ మరికొందరు బి. కె. డి. ప్రతినిధులు మంత్రి వర్గంలో చేరగలరన్నారు.

మెజారిటీనిరూపణకు అసెంబ్లీ సమావేశం

గవర్నర్‌కు ఎస్.ఎస్.పి.వారు ఉపనాయకుని లేఖ

బారియా నవంబరు 6 : మంత్రుల జాబితాను త్వరలో ఖరారు చేసి మెజారిటీ నిరూపించుకోడానికి శాసనసభను సమావేశపరచవలసినదిగా ముఖ్యమంత్రికి ఆదేశం ఇవ్వాలని కోరుతూ ఉత్తరప్రదేశ్ శాసనసభలోని ఎస్. ఎస్. పి. వర్గం ఉప నాయకుడు శ్రీ శంభునాథ్ చౌధురి రాష్ట్ర గవర్నరుకు ఒక తంతి పంపారు. ఒకరిద్దరు కాబినెట్ మంత్రులు పదవీ ప్రమాణస్వీకారం చేయడాన్ని బట్టి చూస్తే సంయుక్త విధాయక దల్ భాగస్వామి పక్షాల మధ్య ఐక్యత లేదని తేలుతోందని ఆయన అన్నారు.

పార్టీ కనీస కాల వ్యవధి కార్యక్రమం ఆమోదించబడని పక్షంలో పార్టీకి చెందిన ఏ శాసనసభ్యుడూ కూడా మంత్రివర్గములో చేరరాదని ఎస్ ఎస్. పి. జాతీయ కార్యవర్గం ఆదేశించినదని ఆయన చెప్పారు.

కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

లక్నో, నవంబరు 6 : సంయుక్త విధాయక్ దల్ మంత్రివర్గములో చేరిన శ్రీ మధుప్రసాద్ త్రిపాఠీ, శ్రీఅనంతరామ్‌జైస్వాల్‌లకు వరుసగా వ్యవసాయం, పరిశ్రమల శాఖలను కేటాయించారు. పరిశ్రమల శాఖలో చక్కెర మిల్లులను మినహాయించారు.

ముఖ్యమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్‌తో సహా 22 శాఖలు ఉన్నాయి.

పజా వ్యతిరేకమయిన చర్యలు తీసుకోలేదు: చరణ్ సింగ్ ప్రకటన

లక్నో, నవంబరు 6 : భారతీయ క్రాంతి దల్ ప్రభుత్వం ఉత్తరప్రదేశ్‌లో తన పరిపాలనా కాలంలో జారీచేసిన ఏ ఆర్డినెన్సునా ప్రజా వ్యతిరేకమైనదిగా భావించడం లేదని ఏ ఆర్డినెన్సునయినా ఉపసంహరించుకోవడం తమకు సమ్మతమేనని ఏ వ్యక్తికూడా మాట ఇవ్వలేదని భారతీయ క్రాంతిదల్ అధ్యక్షుడు శ్రీ చరన్‌సింగ్ యు. పి. ముఖ్యమంత్రి శ్రీ టి.ఎన్. సింగ్‌కు వ్రాసిన లేఖలో స్పష్టం చేశారు.

అయితే సంయుక్త విధాయక్‌దల్‌ను ఏర్పాటుచేయాలన్న ఆదుర్దాలో 6,25 ఎకరాల పరిమితి వరకు భూమి శిస్తును రద్దు చేస్తామని బి.కె.డి. చెప్పినదని, ప్రస్తుత సంయుక్త విధాయక్‌దల్‌లోని నాలుగు భాగస్వామ్య పక్షాలు అంగీకరించినట్లు చెప్పబడుతున్న కార్యక్రమంలో పై అంశమే కాకుండా మరి రెండు మూడు ఇతర చర్యలు కూడా పొందుపరచబడి ఉన్నాయని అయితే ఎంత కాలంలోగా వాటిని అమలుజరపాలి అన్న విషయమై ఎలాంటి అచ్చుబాటు ఇవ్వడం జరగలేదని ఆయన వ్రాశారు.

ఆర్డినెన్సులను ఉపసంహరించుకోడంలోను, 6.25 ఎకరాల వరకు శిస్తును రద్దు చేయడంలో ఎస్.బి.డి. మంత్రివర్గం వైఖల్యం పట్ల నిరసన తెల్పుతూ పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజనారాయణ ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖ శ్రీ చరన్‌సింగ్ ఈ లేఖ వ్రాశారు.

ఢిల్లీలో నిరాకరీ వార్షికోత్సవాలు

న్యూఢిల్లీ, నవంబరు 6 : నవంబర్ 7వ తేదినుండి 9 వరకు అక్కడ జరిగే సంత్ నిరంకారీ సంస్థ 23వ వార్షికోత్సవంలో మత సామరస్యం భావనైక్యతలకు అధిక ప్రాధాన్యత వుంటుంది.

దేశం నాలుగు మూలలనుండి, విదేశాలలో వివిధ ప్రాంతాలనుంచీ ఎన్నో వేలాది ప్రతినిధులకై గుడారాలు, ఒక మార్కెటుతో సహా విశాలమైన మైదానంలో చిన్న పట్టణప్రాంతం నిండింది.

విజయవాడ ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి సంమంజూరు

విజయవాడ, నవంబరు 6: కృష్ణాజిల్లా పత్రికా జర్నలిస్టుల సంఘం వారి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికిగాను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మంజూరు చేసిన 0.03—10వ ఎకరపు గజాల స్థలాన్ని నవంబర్ 1వ యూనియన్‌కు అప్పగించారు. ఈ స్థలంలో భవననిర్మాణానికి కంకుస్థాపన చేయడంకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని ఆహ్వానించాలని భవన నిర్మాణ సంఘం నిన్న ఇక్కడ సమావేశమై నిర్ణయించింది. అవసరమయిన విధంగా వసూలు చేయాలని, ఈ లోగా తాత్కాలిక అవసరాలకు ఒక గదిని నిర్మించాలని కూడా సంఘం తీర్మానించింది. స్థలాన్ని ఎట్టి ఇబ్బందులు లేకుండా అప్పగించడంలో సాయపడిన రెవిన్యూ, పి. డబ్ల్యు.డి., పోలీసు అధికారులకు సంఘం కృతజ్ఞత తెలిపింది. ఈ విషయాన్ని జర్నలిస్టు సంఘాధ్యక్షుడు శ్రీ వి.జి. బాలకృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ పి. పుల్లయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

4 కాంతి వాయి

పుష్పదని అన్నారు. శతాబ్దాలుగా అణచివేయబడిన వెనుకబడిన వర్గాల వారికి చక్కటి స్థాయిలో పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం, సమాజం తమ యావచ్ఛక్తిని వినియోగించడంలో అభిప్రాయభేదాలకు తావులేదని ఆయన చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ దశరథరామారెడ్డి స్వాగతవ్యాసం చేస్తూ, మారుతున్న వాతావరణాన్ని, పెరుగుతున్న జీవన వ్యయాన్ని ప్రభుత్వం గుర్తించాలని, వెనుకబడిన తరగతుల వారి విద్య, సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి యింతకంటా కేటాయింపులు చేయాలని కోరారు.

స్థానిక జవహర్‌భారతి కళాశాలడైరెక్టర్ శ్రీ డి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, కళాశాలలో చదువుకునే విద్యార్థుల సంక్షేమం కోసం ఆదనపు కేటాయింపులు జరపవలసిన అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం యీ సదస్సు ప్రమత్త అక్షమని పేర్కొన్నారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: నవంబరు 7 శనివారం— తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది. 8 ఆదివారం— తిథి మంచిది. రాత్రి గం. 8.42 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు.

ప్రయాణాలకు: నవంబరు 7, శనివారం తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది (వర్జ్య మానయోగం మంచిది) 8 ఆదివారం—తిథి మంచిది. రాత్రి గం. 8.42 వరకు నక్షత్రం సామాన్యం. (రాక్షసయోగం మంచిది కాదు) తరువాత మంచిది కాదు. (చరయోగం మంచిది కాదు)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: నవంబరు 7: ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కొంచెం శ్రమ మీద నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మీ అంచనాలు తారుమారు కాగలవు. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. మీకుమున్ముందు ఉపయోగించగల పరిచయాలు ఏర్పడుతాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా వుంటుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు

7.11 1970 శనివారం

శ్రీ సం. 1892 కార్తిక మాసం 16

మేషం

వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి గుర్తించగలదు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. పశ్చిమనక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కట్టుకొంటారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. దైవకార్యాలు నెరవేరతాయి. రోహిణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మిథునం

అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సంతోషకరమైన వార్తలను వింటారు. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కర్కాటకం

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పునర్వసు నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో శ్రమ మీద అనుకూలం లభిస్తుంది. సాటివారిలో వాదప్రతివాదాలు తగవు. పుణ్యకార్యాలు చేస్తారు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. ఉత్తర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తులం

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మాతృవిషయాలు తెల్పుకొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. చిత్తా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృశ్చికం

కొన్ని వ్యవహారాల్లో ఆదాయంకంటే ఆడంబరం అధికంగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాల మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. దైవకార్యాలు నెరవేరతాయి. అనూరాధ నక్షత్ర జాతకుల జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మకరం

అన్నివ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభించగలదు. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. శ్రవణ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

కుంభం

మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు. ప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

కొన్ని వ్యవహారాల్లో అవసరమైన తమ కలుగుతుంది. మీ తాలూకు మనుషులు సహకరిస్తారు. అధిక వ్యయం జరుగుతుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

—సిద్ధాంత్ హోప్

వెలిగండ్ల సమితి గ్రామాల దుస్థితి

ఆర్యా!

ఒంగోలుజిల్లా కనిగిరి తాలూకా వెలిగండ్ల సమితి ప్రాంతమందు దాదాపు పది గ్రామ పంచాయితీలు ఉన్నవి. సుమారు 30 వేల ప్రజలకు రోడ్డు—బస్సు—విద్యుచ్ఛక్తి—వైద్య సదుపాయములు లేవు. దాదాపు 20 సంవత్సరముల నుండి పెద్దపెద్ద రాజకీయ నాయకులతో చర్చించినా, ప్రభుత్వాధికారులకు 30 మంది ప్రజల నుండి అర్జీలు సమర్పించినా, ఈ ప్రాంతపు అభివృద్ధిని గూర్చి ఆలోచించిన ఏ ప్రభుత్వాధికారులు గాని, రాజకీయ ప్రజా నాయకులు గాని లేరు. మరలా అతిశయోక్తి లేదు. వేములపాడు—రాళ్లపల్లి మధ్య గల పది గ్రామ పంచాయితీ ప్రజలు తాలూకా ఒంగోలు కనిగిరి చేరవలయువన్న— కనిగిరి నుండి తమ గ్రామములకు చేరవలయునన్న 10 మైళ్లు అక్షరాలా పదిమైళ్లు నడచి వెళ్లవలయును. దాదాపు ఆంధ్రలో పదిమైళ్లు నడచి వెళ్లవలసిన గ్రామములిలా యేయిని స్వప్నమనుగా స్వప్నచ్ఛాయ, ప్రజలకు వైద్య సదుపాయములు లేవందున రోగులు తాలూకాకేంద్రమైన కనిగిరి తీసుకు వెళ్లవలసినచో ఈ పది మైళ్లు నడచి వెళ్లవలసిందేమోనో తీసుకు వెళ్లకపరికి ఆ రోగి ఆకాల మృత్యువు వాతబడ్డ పుడమరణం చూడ కలదు. వేములపాడు—రాళ్లపల్లి మధ్యన గల ఒక గ్రామమైన గుడిపాటిపల్లెయను గ్రామమువందు ప్రభుత్వ సహాయమున చేసినదువున్న ఉన్నత పాఠశాల గూడ పాఠశాల పాఠాలలు గలదు. సదరు పాఠశాలలయందు పని చేయుచున్న ఉపాధ్యాయులు సెలవుల సందర్భమున తమ తమ స్వగ్రామములకు వెళ్లవలయు ఎన్న పదిమైళ్లు నడచి వెళ్లి నానాక్లేశములకు గురియగుచున్నారు.

కావున కొత్తఒంగోలు జిల్లా నిర్వహణ ఈ సందర్భంలోనైనా వెనుకబడిన ప్రాంత అభివృద్ధి కేటాయించబడిన నిధులలోనైనా కొత్తజిల్లా అధికారులు అల్లరిపనిచేయకారులు వేములపాడు—రాళ్లపల్లి సక్కారోడ్డును నిర్మించి రోడ్డు—బస్సు సౌకర్యము కల్గించి ముప్పుదినే ప్రజలకు కొత్తజిల్లా అధికారుల పాలిత గుడురని ఆశించుచున్నాము.

(గుడిపాటిపల్లి) ఎ. తిరుపతిరావు.

(మాజీ పంచాయితీబోర్డు ప్రెసిడెంటు)

రైతులు

పనిచేసేవారి వేతనాలు: మిల్లరుల సమస్య

ఆర్యా!

రైసు మిల్లులలో పనిచేసే అన్ని వర్గముల వారికి ప్రభుత్వం జి. ఓ. నెం. 1090 హెచ్ ది 7—7—70 లో కనిపించే వేతనములను నిర్ణయించింది. వీటిని తేదీ 6—8—70 నుండి యివ్వవలసినదిగా ఆదేశించింది. యీ వేతనములు లోగడ యివ్వబడుచున్న వాటికంటె సుమారు 50 శాతం పెచ్చు.

ఒక సంవత్సరములో ఒక మిల్లు 15000 స్త్రీంటాల్లు ధాన్యం వర్కు చేసినచో, యీ అధిక వేతనములు, బోనసులు వగైరాలు వల్ల రు.20,000/— లు మిల్లర్కు అధికముగా ఖర్చు కాగలదు. పెంచిన మొత్తం పిలా భర్తీ చేసుకోవాలో తోచక మిల్లరు ఆందోళన చెందుచున్నారు. కనీసం ప్రభుత్వం బియ్యం రేట్లు నిర్ణయించే సమయంలో నైనా యీ మొత్తమును దృష్టిలో పెట్టుకొని రేట్లు నిర్ణయించుటయో లేక లాంకోక మార్గము చూపుటయో చేయనిచో రైసు మిల్లింగు పరిశ్రమ మనజాలదు అని ప్రభుత్వమునకు విన్నవించు చున్నాను.

(బందరు) వేమూ లంకటరత్నం

పశ్చిమ మంత్రివర్గంలో కాపులకు ప్రాతినిధ్యం

విజయవాడ, నవంబరు 6: కృష్ణాజిల్లా కాపు తెలగ మహాజన సంఘం కార్యనిర్వాహక సమితి 2వ తేదీ

మాజీ రాజుల భరణాల పరిహారాలపై సమస్య

కేంద్ర మంత్రివర్గం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 6 :

మాజీ రాజులకు యివ్వవలసిన భరణాల స్థానే పరిహారాలు, తాత్కాలిక భత్యాల మురాయిదా ఎత్తివేయడానికి నిన్న కేంద్ర మంత్రివర్గం చర్చలు జరిపింది. కాని ఏ నిర్ణయమూ తీసుకోలేకపోయింది.

మాజీ రాజుల భరణాలు గుర్తింపు రద్దు చేసి వారికి యివ్వవలసిన పరిహారం పై అనేకమారులు చర్చించిన కేంద్ర మంత్రి వర్గం నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఈ విషయం పై మరి కొన్ని రోజుల తర్వాత మరో సారి క్షుణ్ణంగా పరిశీలించి చర్చించి నిర్ణయం తీసుకోవాలనే వుద్దేశం కేంద్ర మంత్రివర్గానికి వున్నట్లు తెలియవచ్చింది.

ప్రభుత్వ మాజీ రాజుల గుర్తింపు రద్దు చేయడం ప్రస్తుతం చెల్లుతుందా? లేదా? అన్న న్యాయ విమానం సుప్రీంకోర్టులో జరుగుతున్నప్పుడు ఈ భరణాల స్థానే పరిహారం యివ్వడం అంశాలపై ఒక నిర్ణయం తీసుకోడం భావ్యమా ? వాంఛనీయమా? అన్న అంశ మంత్రివర్గాన్ని వేధించినట్లు తెలుస్తున్నది. ఇది యిలావుండగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి భరణాల పరిహారాల చెల్లింపు పై ఒక పథకాన్ని రూపొందించి పార్లమెంటు ఎదుట ఉంచి వుంటారని భావించింది.

నిన్నటి మంత్రివర్గ సమావేశాన్ని శ్రీమతి గాంధిలాల్ చల్లు న్యూఢిల్లీలో నిర్వహించారు. తమ సహచరుల అభిప్రాయాలు తీసుకోడం దలచి ఆమె ఇలా సమావేశం ఏర్పాటు చేశారు.

సి. వి. రామన్ ఆస్వస్థత

ప్రస్తుతం కోలుకుంటున్నవైనం

బెంగుళూరు, నవంబరు 6 : ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త నోబెల్ బహుమాన గ్రహీత డా. చంద్రశేఖర వెంకటరామన్ ఈ నెల 7వ తేదీ శనివారం నాడు 83వ జన్మదినోత్సవం చేసుకోబోతున్న తరుణంలో మూడు రోజుల క్రితం వారికి గుండెపోటు వచ్చింది. అయితే ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగుగా ఉన్నది. కోలుకుంటున్నారు. ఇక్కడి ప్రముఖ వైద్యులు అనువత్తలో ఉన్న వారిని కలుసుకోవడంకు ఎవరికీ అనుమతి లభ్యం కావడం లేదు. వారి ఆరోగ్యం మెరుగై కోలుకుంటోంది.

1930లో డా. సి. వి. రామన్‌కు భౌతిక శాస్త్రంలో కాంతిపై పరిశోధనలకు నోబెల్ బహుమానం లభించింది. శాస్త్రం పామతం. అంతిమ శ్వాస వరకూ ఆరాధిస్తాను అని ఆయన యిటీవల ఒక ఇంటర్ వ్యూలో అన్నారు.

దేశంలో నేడు యువశాస్త్రవేత్తలకు ఎరి శోధన సౌకర్యాలు లేవు అన్న వాదాన్ని ఆయన అంగీకరించలేదు.

శాస్త్రకారుడు స్వతంత్రంగా పరిశోధనలకు అంకితమయి పోవాలి. ప్రభుత్వ సహాయం ఆదరణలకై వేచియుండరాదు అని డా. సి. వి. రామన్ అన్నారు.

నా పరిశోధనలకు అవసరమైన పరికరాలన్నీ యింతేనంటూ ఆయన తమ సొరుగులో నుంచి చిన్న డబ్బీనొకదానిని తీసి చూపించారు. నాకు పరిశోధనలు చేయుటానికి జీవితాంతం స్వేచ్ఛ లభించింది. అదే చాలు. రంగులు కాంతులు నాటిపై నా పరిశోధనలు చివరిదాకా సాగిస్తాను. అని యీ ప్రపంచ ప్రఖ్యాత కాంతి శాస్త్రవేత్త అన్నారు.

రామన్ ఎఫెక్టు పేరిట భౌతికశాస్త్రంలో ఒక ప్రత్యేక అధ్యాయం సైన్సు ఉన్నత విద్యార్థి అధ్యయనం చేయనిదే అతని పరీక్ష గట్టెక్కదు. శ్రీ రామన్ ప్రకృతి ప్రియులుగా ఆయన పరిశోధనాలయం అంతా సొంతంగా పట్నానికి 15 మైళ్ల దూరంలో నీలగిరి శైల ప్రకాల లోయలో 15 ఎకరాలమేర నాక్రమించుకున్నాయి. ఆయన నివాసగృహం కూడా అందులోనే.



ఇటీవల కర్నూలు పట్టణంలో జరిగిన రాష్ట్ర ప్రత్యేక పోలీసు దళాల ఆటల పోటీల సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ఉపన్యసిస్తున్న దృశ్యం.

ఆంధ్రలో ధాన్యం నిల్వలను అవకతవకలు లేకుండా సంస్థ తక్షణం సేకరించాలి

ఢిల్లీలో ముఖ్యమంత్రి సూచన: చర్చలకై కేంద్ర మంత్రి షిండే షా నవాజ్‌ఖాన్ ఈ 8న హైదరాబాదు వస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ నవంబర్ 6

ఆంధ్రప్రదేశ్‌లో రైతులవద్ద నిల్వఉన్న ధాన్యాన్ని, బియ్యాన్ని భారత్ ఆహారసంస్థ శీఘ్రంగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నిన్న కోరారు.

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌తో నిన్న సాయంత్రం తాము జరిపిన సమావేశం సందర్భంగా ఆయన ఈ విషయం ప్రస్తావించారు.

అనంతరం శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని, కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రాంను కూడా కలుసుకున్నారు.

కేంద్ర నాయకులతో చర్చల అనంతరం శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ధాన్యం మిగులు నిల్వల సమస్యను పరిష్కరించే విషయమై చర్చించేందుకు కేంద్ర ఆహార శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే, ఆహార సంస్థ అధ్యక్షుడు శ్రీ షా నవాజ్‌ఖాన్ నవంబరు 8వ తేదీన హైదరాబాద్‌లో తమను కలుసుకుంటారని తెల్పారు.

రైతులకు మరుపురుగు ఇవ్వడంతో పాటు, రంగు పోయిన నిల్వలను కూడా సేకరిస్తే చాలా బాగా ఉంటుందనీ, దెబ్బతిన్నవరుకు వినియోగానికి అయ్యేమైన వరుకు కొనుగోలు చేసుకోవలసిందే శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

అరవై, డెబ్బై వేల టన్నుల ధాన్యం, బియ్యం నిల్వలు ఉన్నట్లు ఒక దశలో అంచనా వేయబడింది. ప్రస్తుతం మిగులు నిల్వలు 5 మేరకు ఉన్నవే తమకు తెలియదనీ ఆయన చెప్పారు.

తమ రాష్ట్రంలోని రైతులు రెండు సంవత్సరాల పాటు దెబ్బతిన్న తరువాత మళ్లీ ఇప్పుడిప్పుడే పండిస్తున్నారనీ, కనీసం యీ ఒక్క కారణాన్ని పురస్కరించుకుని అయినా వారికి తోడ్పడాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఇప్పటికే వచ్చిన ఖరీఫ్ పంటనే కాక, త్వరలో రానున్న ఇతర రకాల ధాన్యాన్ని కూడా ఆహార సంస్థ కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.

ప్రధానమంత్రితోనూ, కొత్త కాంగ్రెసు అధ్యక్షునితోనూ, తాము జరిపిన చర్చలపై వ్యాఖ్యానించడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిరాకరించారు. వారితో ఏ విషయాలు చర్చించింది జరిపారు.

పాత శివాలయంలో కార్తీకోత్సవ కార్యక్రమం

విజయవాడ, నవంబరు 6 : ఇక్కడ పాత శివాలయంలో కార్తీకమాస ప్రారంభం నుండి శ్రీ కార్తీక అభిషేక, నక్షత్ర కార్యక్రమం నిర్వహించ బడుతోంది. నిత్యమూ శ్రీ భ్రమరాంబ అమ్మవారికి నాలుగు సహస్ర నామార్చనలున్నూ, శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్లకు నిత్యము సహస్ర లింగార్చనలూ జరుగుతున్నాయి.

పాలకవర్గ అధ్యక్షులు శ్రీ బొప్పర్తి వేంకట సుబ్బారావు అధ్యక్షతన 28—11—70 వరకు జరిగే యీ కార్యక్రమంలో నిత్యమూ ఉదయం శ్రీ ఆంబటిపూడి కొండయ్యశాస్త్రి శివపురాణ ప్రవచనం చేస్తున్నారు. శ్రీ కుందుర్తి సత్యనారాయణమూర్తి నిత్యమూ అమ్మవారికి తులాభార కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

24వ తేదీన శ్రీ శ్రీ శ్రీ మల్లేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన, శ్రీ భ్రమరాంబ అమ్మవారికి సహస్రగణార్చన జరుగుతోంది.

శంభు మహారాజ్ అంత్యక్రియలు

న్యూఢిల్లీ, నవంబర్ 6 : నేడు యమునా నది తీరంలో శంభుమహారాజ్ భౌతిక కాయానికి అంత్యక్రియలు జరిగాయి. పెద్ద కుమారుడు శ్రీ కృష్ణమోహనీ అగ్ని సంస్కారం జరిపారు.

శాంతి రక్షణకు రెడ్‌క్రాస్ పాత్ర

రాష్ట్రపతి ప్రశంస: ఢిల్లీలో భారతీయ రెడ్‌క్రాస్ సంస్థ స్వర్ణోత్సవాలు ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 6 : సంఘర్షణలకు అలవాలంగా వున్న నేటి ప్రపంచంలో రెడ్‌క్రాస్ సంస్థ పాత్రకు విశేష ప్రాధాన్యం కలదని సుస్థిర శాంతిని సాధించడంలో రెడ్‌క్రాస్ ఉద్యమం గట్టి కృషి చేయగలదనితాను ఆశిస్తున్నానని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న యిక్కడ చెప్పారు.

భారతీయ రెడ్‌క్రాస్ సంస్థ స్వర్ణోత్సవాలకు శ్రీ గిరి నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ ప్రపంచపౌరుడు ప్రపంచం నేడు క్లిష్ట దశలో వున్నదనీ, మానవ చరిత్రలో ఇలాంటి దశ ఎప్పుడూ రాలేదనిఅన్నారు.

శ్రీ గిరి ఇంకా ఇలా పేర్కొన్నారు.

"సంవత్సర విశేషంగా అభివృద్ధి చెందడానికి వీలుగా శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం పురోగమించింది. అదే సమయంలో ఈ పరిజ్ఞానమే ప్రపంచ వినాశకర మారణాయుధాలను కూడా మానవుడి చేతికిచ్చింది.

అగ్రరాజ్యాల ఆధిక్యతల కారణంగా, భయజనితమైన శాంతిమాత్రం కొనసాగుతున్నది. అణ్వస్త్రాల నిల్వలు పెరిగిపోవడంతో ఉద్రిక్తత బాగా పెరుగుతున్నది.

శాంతి, అభ్యుదయం, లేదా సర్వ వినాశం ఈ రెండే ప్రపంచం ఎదుటవున్న మార్గాలు.

"ఇట్టి స్థితిలో "రెడ్‌క్రాస్ ఉద్యమం శాంతి సాధనా కార్యక్రమాలను కూడా నిర్వహించడానికి ముందుకు రావడం ముదావహం.

రెడ్‌క్రాస్ సొసైటీ స్వర్ణోత్సవ సందర్భంగా తంతి, తపాలా శాఖవారు ముద్రించిన ప్రత్యేక తపాలా బిళ్ళను రాష్ట్రపతి విడుదల చేశారు.

తొలుత భారతీయ రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. కె. షా సభ్యులకుస్వాగతం చెప్పారు.

ఇదంతా కేంద్రం కేటాయింపులు పెంపుదలకు యత్నం: షేర్‌సింగ్ వివరణ

చండీగఢ్, నవంబరు 6: విద్యకోసం కేంద్రప్రభుత్వం తన బడ్జెట్‌లో కేటాయిస్తున్న రెండున్నర శాతం మొత్తాన్ని వచ్చే 15 సంవత్సరాలలో ఆరు శాతానికి పెంచుతుందని కేంద్రప్రభుత్వ రేడియో సమాచార శాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రస్తుతం ప్రభుత్వం విద్యకోసం తలకు పదహారు పదిహేడు రూపాయలు ఖర్చు చేస్తున్నదనీ, వచ్చే 15 ఏళ్లలో దీనిని తలకు యాభై, అరవై రూపాయల మేరకు పెంచడానికి యత్నం జరుగుతున్నదనీ ఆయన వివరించారు.

అక్రమిత భూభాగం నుంచి ఇజ్రేల్ వైదొలగాలి

ఆఫ్రికా, ఆసియా రాజ్యాల తీర్మానం: సమితి ఆమోదం

ఐక్యరాజ్యసమితి, నవంబరు 6 : అక్రమిత భూభాగం నుంచి ఉపసంహరించుకోవలసిందిగా ఇజ్రేల్‌ను కోరుతూ ఆఫ్రికా—ఆసియా రాజ్యాలు ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని సమితి సర్వప్రతినిధి సభ నిన్న ఆమోదించింది.

ఇది శాంతి సాధన కృషిలో వెనుకంజ కాగలదని అమెరికా, ఇజ్రేల్ హెచ్చరిక చేశాయి.

20 ఆఫ్రికా—ఆసియా రాజ్యాలు, యుగోస్లావియా ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనుకూలంగా 57 వోట్లు, వ్యతిరేకంగా 16 వోట్లు వచ్చాయి.

లాటిన్ అమెరికా దేశాలు ప్రతిపాదించిన వేరొక తీర్మానం 49—45 వోట్ల తేడాతో వీగిపోయింది. 27 రాజ్యాలు గైరు హాజరయ్యాయి.

ఆఫ్రో—ఆసియన్ తీర్మానం' ఈ క్రింది అంశాలు కలవు :

(1) బలప్రయోగంతో ఇతరుల భూభాగాలను ఆక్రమించడాన్ని అంగీకరించరాదు.

(2) ఆక్రమిత అరబ్ భూభాగాలను ఇజ్రేల్ ఖాళీ చేయాలి.

(3) పశ్చిమాసియాలోని అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని, సరిహద్దులను గౌరవించాలి.

(4) సమస్యలను శాంతియుతంగా పరిష్కరించి శాంతియుత సహజీవనం చెందాలి.

(5) పాలస్తీనా ప్రజల హక్కులను గౌరవించి సమస్య పరిష్కారంలో వారితో సంప్రదించాలి.

(6) భద్రతా మండలి తీర్మానంలోని అన్ని అంశాలు పూర్తిగా అమలు పరచాలి.

(7) బాల్పల నిర్వహణను మరి 90 రోజులు పొగించాలి.

(8) ఉథాంట్ దూత జారింగ్ తన శాంతి కృషిని తిరిగి ప్రారంభించాలి.

(9) శాంతి కృషి పురోగతిపై ఉథాంట్ రెండు మాసాలలోగా సర్వ ప్రతినిధి సభకు నివేదిక సమర్పించాలి.

(10) మండలి తీర్మానం అమలు ఏర్పాట్ల విషయమై భద్రతా మండలి వెంటనే పరిశీలించాలి.

తమ తీర్మానాన్ని ఇజ్రేల్ విదేశాంగమంత్రి అబా ఇబాన్ బహిరంగంగా బహిరంగపరిచడంవల్లనే జారిపోయినదని లాటిన్ అమెరికన్ దేశాల ప్రతినిధి ఒకరు వ్యక్తిగత వారితో చెప్పారు.

ఆఫ్రో—ఆసియన్ తీర్మానం వెగ్గిగంగా మాత్రాన సమస్యకు పరిష్కారం సుదూరంగా లభించక పోయినప్పటికీ, సమితిలో అమెరికాకు వాతావరణం ఏమాత్రం అనుకూలంగా లేదని దక్షత్య వర్గాలవారు అన్నారు.

రెండుమాసాలలోగా శాంతి కృషి ఫలితం కనపడితే భద్రతామండలి ఇజ్రేల్‌పై చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడుతుందని ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

భారత్ చలనచిత్ర ఉత్సవాల రద్దు

ఖాట్మండులో విద్యార్థి ప్రదర్శన కారణంగా

ఖాట్మండు, నవంబరు 6: ఖాట్మండులో భారత్ వ్యతిరేక విద్యార్థి ప్రదర్శన కారణంగా రేపటినుంచి ప్రారంభం కావలసివున్న భారత చలనచిత్రోత్సవం రద్దయినాయి. ఈ ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు జరుగవలసి ఉంది.

తమిళనాడు రాఫి బంపర్ బహుమతులు

రు. 10 లక్షలు

తమిళనాడు - 10 సీరీస్.....రు. 11—50 రిజిస్టర్ పోస్టు ద్వారా. ఇతర రాష్ట్రాలవారు రాఫిల్ టిక్కెట్లు కూడా లభించును. తేదీ 25—10—70నాడు జరిగిన తమిళనాడు స్టేట్ లాటరీస్ డ్రా యందు ఒక — రెండవ బహుమతి PT 975591 (రు. 10,000), రెండు—ఒక్కొక్కటి వెయ్యి రూపాయల చొప్పునను, పదమూడు— వంద రూపాయల బహుమతులు మా ద్వారా గెలుపొందినవి తెలుపుటకు ఆనందిస్తున్నాము. మీకు కావలసిన టిక్కెట్లకు ఎం. ఒ. చేయండి.

STATES LOTTERIES CENTRE

36 Muker Nallamuthu Street, Madras

ఎండోమెంట్సు కమీషనరుఘారి కార్యాలయం

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

Notice no C5/52037 70 తేది 23—10—1970

1966 ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ అండ్ హిందూ రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్సు చట్టము 17 సెక్షన్ 74 (1) నిబంధన క్రింద నోటీసు:—

కడపజిల్లా, ప్రొద్దుటూరు తాలూకా & టవున్ శ్రీ ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయం మేనేజింగ్ ట్రస్టీ ఈ క్రింద షెడ్యూలులో తెలిపిన యు.2—92వెంట్ల విస్తీర్ణముగలభూమిని విక్రయించుటకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసినారుగాన యీ వ్యవహారములో ఆసక్తియున్న వ్యక్తులు తమలక్షేపణలు లేదా సలహాలను వ్రాతపూర్వకముగా 30—12—1970 తేదీలోగా యీ కార్యాలయమునకు పంపవలసినదిగా తెలియ పర్చడమైనది.

ఈ వ్యవహారమునూర్చి 30—12—70 తేది మ 2 గంటలకు హైదరాబాదు నాంపల్లిలో గల కార్యాలయములో జాయింటు కమిషనరు వారు విచారణ చేయుదురు. విచారణకు హాజరుకానియెడల పరోక్షములో నిర్ణయము చేయుదురు.

షెడ్యూలు

(ఎ) ఉద్దేశించిన వ్యవహారముయొక్క తరహా : బహిరంగ వేలములో భూమి విక్రయము.

(బి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు సంబంధించిన సరిహద్దులు అనగా పరిమాణములు, విస్తీర్ణము మరియు నుమిసిపాలిటీ హద్దులలో ఉన్నట్లయితే వార్డునెంబరు, ఇంటినెంబరు వగైరా.

సర్వే నెంబరు	మ. నెం	విస్తీర్ణము యు—సెం	సరిహద్దులు
శ్రీ ముక్తి రాము లింగేశ్వర స్వామి ఆలయం, ప్రొద్దుటూరు టవున్, తాలూకా, కడప జిల్లా.	404	1—62	ఉత్తరం : శ్రీమతి పద్మజాల గంగ మ్మకు చెందిన భూమి. తూర్పు : శ్రీ తాపికొమరి సరిసింహులు వగైరాల భూమి. దక్షిణం: ప్రభుత్వదేవిక్ స్కూలు పశ్చిమం : పారంబోకు రస్తా కలదు.
	387	0—89	ఉత్తరం : ఎదుత్తు పారంబోకు. తూర్పు : ప్రొద్దుటూరుటవున్ పరియా దక్షిణం : శ్రీ బద్వేల్ పెద్దపుల్లా రెడ్డికి చెందిన భూమి. పశ్చిమం : శ్రీ జి. రామయ్య కుమారుడు జి. సుబ్బయ్యగారిభూమి
	389/2	0—41	ఉత్తరం : శ్రీ కొలిశెట్టి వెంకటరెడ్డి గారి భూమి. తూర్పు : శ్రీ కుంటా సుబ్బయ్య గారి భూమి. దక్షిణం : శ్రీ బద్వేల్ పెద్దపుల్లా రెడ్డికి చెందిన భూమి. పశ్చిమం : శ్రీ కోటులరెడ్డిగారి భూమి

(పి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు సంబంధించి, లాండు రెవెన్యూ, సెస్సు, డిటిరెంటు, గ్రౌండు ప్రపర్టీ టాక్సు వగైరాల బకాయి చేసిన రశీదుల్లో రు. 5—27.

(పి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు గల తాకట్టులు— వివరాలు.

(ఇ) ఈ వ్యవహారము అమ్మకమునకైనట్లయితే, అంతవరకు సమాలు క్రయధర : రు. 10,000/—.

(బాయింటు కమిషనరువారి ఉత్తర్వులతో)

కె. గోపాలన్,

పర్సనల్ అసిస్టెంట్ II

మహామేధావి, దేశభక్తుడు దేశబంధు, సి. ఆర్. దాసు

ప్రధాని శ్రీమతి ఇందిర జోహార్లు

న్యూఢిల్లీ, నవంబరు 6 : మహామేధావి, అకలంక దేశభక్తుడు దేశబంధు చిత్తరంజన దాసు అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నివాళులర్పించారు.

సమస్యలను తీవ్రతరంగాను హేతుబద్ధంగాను చిత్తరంజనదాసు పరిశీలించేవారని ప్రధాని పేర్కొన్నారు.

పాండిత్యంతో కూడిన వాగ్ధోరణితో శ్రీ దాసు ప్రజలను మంత్రముగ్ధులనావించే వారు. ఆయన సాగర సంగీతం వ్రాశారు. ఆయన సాగర గంభీరుడు.

చిత్తరంజనదాసు శతజయంతి సందర్భంగా ప్రసంగిస్తూ ఆయనది కవిహృదయం అని ప్రధాని అన్నారు.

వృత్తి రీత్యా చిత్తరంజనదాసు న్యాయవాది. విస్తృత పేరుతో పత్రాన పాటించడానికి ఆయన తమ కాలాన్ని వెచ్చించే వారు. అయితే అందువల్ల ఆయనకు లభించింది ఆనారోగ్యం, దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి అని ప్రధాని తమ రేడియో ప్రసంగంలో పేర్కొన్నారు.

హిందూ ముస్లిం సమైక్యతను ఆయన బలపరచి ప్రధాని ప్రస్తుతించారు. పరస్పరితంగా వ్యవహరించడానికివారిని సేవచేశారున్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ బద్ధ ప్రభుత్వ ప్రాముఖ్యతను పరిరక్షించడానికి వాటి ప్రాముఖ్యతను వివరించిన మహావ్యక్తి, దేశబంధు సి. ఆర్. దాసు అని ఆయన పేర్కొన్నారు.

మన దేశ రాజకీయాలలో హింసాకాండ ప్రవేశిస్తే, దానితో మన స్వాతంత్ర్యం నాశనమవుతుంది. అందువల్ల హింసాకాండ పెరిగి రాదని దానిని రాజకీయంగా తమ దేశంలో వినియోగించరాదన్నది చిత్తరంజన్‌దాసు అని ప్రధాని పేర్కొన్నారు.

తమ కుటుంబంతో చిత్తరంజనదాసుకు గల స్నేహానుబంధాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తావించారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయనచేసిన సేవ, ఆయన వ్యక్తిత్వంగురించి తమ పెద్దలద్వారా ఎక్కువ విషయం జరిగి ఉన్నారు. దేశబంధు సి. ఆర్. దాసు అందరికీ చిరకాలం నిల్చిఉంటారని ప్రధాని తమ ప్రసంగం ముగిస్తూ పేర్కొన్నారు.

పడవప్రమాదంలో 29 మంది గల్లంతు

సియోర్, నవంబరు 6: హోస్‌దాస్ నగర సమీపంలో 60 మంది ప్రయాణికులతో, మూడు పశువులతో వెడుతున్న పడవ మునిగిన ప్రమాదంలో కనీసం 29 మంది నీట మునిగి ఉంటారని పోలీసులు పేర్కొంటున్నారు.

మిగిలిన 28 మందిలోను 21 మంది ఏదో విధంగా ఒడ్డుకు చేరారని తెలుస్తున్నది.

(1వ కాలం తరువాయి)

కుందుర్తి తీర్మానం ఏ దోరణిలో రూపొందించబడినదో, ఆ దోరణిలో కార్యక్రమాన్ని కూడా సమన్వయం కూడా సమీక్షించాలన్నారు.

మన తత్వాన్ని దెబ్బతీయదులున్న వస్తు ఆలోచన పై ప్రసిద్ధుల్లో చేయబడిన వార్తా సంస్థలకు ప్రభుత్వ అధికార పైజామెంట్సును పూర్తిగా నిర్ణయించాలా? అన్న విషయమై కొంత చర్చ జరిగింది. అలాంటి వ్యక్తులకు అధికార పైజామెంట్సు నిర్ణయించాలని మంత్రి అభిప్రాయపడింది.

సమాచార రంగం ప్రతిపాదిక పై ప్రత్యేక నిధులు నిధులు మరి వ్యతిరేకించింది.

తాత్కాలిక కాలంలో

న్యూఢిల్లీ, నవంబరు 6 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో తాత్కాలిక కాలంలో ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు

విశాఖలో రంజీ ట్రోఫీ క్రికెట్ :

ఆంధ్రా బౌలర్ల అసమాన ప్రతిభ

కేరళ మొదటిఇన్నింగ్స్‌లో179పరుగులకే ఔట్: ఆంధ్రకు 211 పరుగుల ఆధిక్యత

విశాఖపట్నం, నవంబరు 6 : కేరళ, ఆంధ్రల మధ్య ఇక్కడ జరుగుతున్న రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలో రెండవ రోజుగా నిన్న ఆట ముగిసే సమయానికి ఆంధ్ర జట్టు 211 పరుగుల ఆధిక్యతను సాధించింది.

ఆంధ్ర జట్టు నిన్న ఉదయం తన మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు నష్టానికి 323 పరుగులు చేసింది. కేరళ జట్టు మొదటి ఇన్నింగ్స్‌ను ప్రారంభించి 97 పరుగుల వరకు ఒక వికెట్‌నుకూడా కోల్పోకుండా ఆడగలిగింది. అంటే ఆ తర్వాత 179 పరుగులకే అలవుట్ అయి అన్ని పరుగుల తేడాలో ఫాలోఆన్‌ను తప్పించుకొన్నది. పిదప ఆంధ్ర జట్టు రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి నిన్న ఆట ముగిసే సమయానికి ఒక వికెట్‌నుకూడా నష్టపోకుండా 67 పరుగులు తీసింది.

నిన్న ఉదయం ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్స్ ఇంకో అరగంటలో డిక్లేర్ అవుతుందనగా బాలాజీరావు, ప్రసాద్‌లు కలిసి ఆంధ్రకు మరో 43 పరుగులు తెచ్చిపెట్టగలిగారు.

ఆ తరువాత కేరళ మొదట ఇన్నింగ్స్ ప్రారంభించిన ఎన్. గోపాలకృష్ణన్, రావు దాస్‌లు బ్యాటింగ్‌లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కాని ఆ తర్వాత వచ్చిన కేరళ బ్యాట్స్‌మన్‌లు ఆంధ్ర బౌలర్లు చంద్రశేఖరరావు, మహేంద్రకుమార్‌ల ధాటికి తట్టుకోలేకపోయారు. చంద్రశేఖరరావు ఒక్కడే 30 పరుగులకు అరు కేరళ వికెట్లను పతనం కావించాడు. మహేంద్రకుమార్ 47 పరుగులకు మిగిలిన ఏడుగురు వికెట్లను పడగొట్టాడు. ఆంధ్ర ఆటగాండ్రు ప్రదర్శిస్తున్న ఉత్సాహాన్ని, ప్రతిభను చూస్తుంటే ఈ పోటీలో వారు తప్పక గెలవగలరనే ఆశాభావం కలుగుతోంది.

స్కోరు వివరాలు : ఆంధ్ర మొదటి ఇన్నింగ్స్ :— బి. రామప్రసాద్—34, మహేశ్వరసింగ్—19, చంద్రశేఖరరావు—1, కె. వెంకటరమణమూర్తి—110, మహేంద్రకుమార్—72, వి. బాలాజీరావు—53, (నాట్ అవుట్) ఆర్.వి.వి.కె. ప్రసాద్ — (నాట్ అవుట్) 27 అదనపు పరుగులు—7, రంగం వికెట్ల పతనం : 1—40, —207, 5—278

కేరళ ఇన్నింగ్స్ :— గోపాలకృష్ణన్—34, ఒ.కె. రామదాసు —68, పత్రేందర్—1, మల్లిక్—4, మహేంద్ర—35 డి.కె.జి—2, కె.సి—9 ఇబ్రహీం (నాటవుట్)—3, ఎ.పి.ఎం. గోపాలకృష్ణన్—0, మురుప్—0, బి. కుట్టికృష్ణన్1, అదనం — 72, మొత్తం 173.

వికెట్ల పతనం : 1—98, —2—112 3—119, 4—119, 5—129, 6—160, 7—174, 8—174,9—175

ఒకే పంటకాలంలో ఎక్కువ పంటలు

భూసారం నష్టపోని పరిస్థితి

ఏలూరు, నవంబరు 6 : పోర్టు ధర్మసంస్థకు చెందిన వ్యవసాయ నిపుణుల బృందం ఒకటి గత 2, 3 రోజులు పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించారు. ఈ బృందంలో శ్రీ ఎ. ఎ. జాన్సన్ బృందం నాయకుడు డా. హెచ్.వార్నర్‌పాల్, హెచ్.పి. శ్రీవాత్సవ, భారత ప్రభుత్వ వ్యవసాయ సభకాల డైరెక్టర్ డా. అంబికాసింగ్, డా. ఎన్.ఎ. ఎన్. శాస్త్రిలు గలరు.

ఈ మధ్యాహ్నం వారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, తక్కువ కాల వ్యవధిలో ఒకే పంట కాలంలో ఎక్కువ సార్లు పండించినా, సరియైన విధంగా ఎరువులు వేస్తూ ఉండిన ఎడల భూసారం నశించి పోదని అన్నారు. పశ్చిమ గోదావరిజిల్లాలో సమితులలోని వ్యవసాయ విస్తరణాధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల ప్రారంభోత్సవమునకు వారు హాజరయ్యారు. (స్వ.వి.)

———:o:———

కలకత్తాలో పోలీసు కాల్పులు

ఇద్దరు దుండగుల వధ

కలకత్తా, నవంబరు 6 : కాబా ప్రాంతంలో ఒక పోలీసు కానిస్టేబుల్ హోటలుకు వెడుతూండగా నిన్న కొందరు దుండగులు అతడిని ఎత్తుకునిపోయి రైలుపట్టాలకు అడ్డంగా కట్టి పడవేశారు. ఆ ప్రాంతానికి పోలీసుదళం హుటాహుటిన వచ్చి దుండగులపై కాల్పులు జరుపగా ఒకడు మరణించాడు. పోలీసు కానిస్టేబుల్ బతికి బయటపడ్డాడు.

నిన్న ఉత్తర దక్షిణ కలకత్తాలో జరిగిన సంఘటనలలో పోలీసు కాల్పులలో ఇద్దరు దుండగులు మరణించారు.

ఉత్తర కలకత్తాలో జరిగిన సంఘటనలో పోలీసు డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ జీపులో నెత్తూరుగా దుండగులు బాంబులతో దాడి చేశారనీ, పోలీసు అధికారులకు గాయాలు తగిలాయనీ, పోలీసులు ఒక రవుండ్ కాల్పుగా ఒకడు మరణించాడనీ తెలుస్తున్నది.

శిరస్సును పూర్తిగా భూస్థాపితం చేసుకుని వచ్చిపోయేవారిని అకర్షిస్తూ విజయవాడ వీధులలో కొత్త రకంగా ఉక్కటనసాగిస్తున్న యువకుడు. ఇలా క్కొక్కచోట రెండు గంటలసేపు ఈ విచిత్ర కీర్తనంతో గడుపుతున్నాడట.

నెహెన్ ప్రభుత్వ పతనానికి కుట్ర

ఉనూకు కారెన్ తిరుగుబాటుదారుల మద్దతు

రంగూన్, నవంబరు 6 : బర్మాలో సాయుధ తిరుగుబాటును ప్రారంభించడం కోసం కారెన్ తిరుగుబాటుదారులు బర్మా మాజీ ప్రధాని ఉనూతో చేతులు కలిపారని, అయితే ఉనూ ప్రధానమంత్రి కావడానికి వారు ఎన్నటికీ అనుమతించబోరని బర్మా రక్షణమంత్రిత్వ శాఖ తెలియజేసింది.

ఉనూ నాయకత్వంలో జాతీయ విమోచన సంఘటనకు వెన్నెముకగా ఉన్న కారెన్లు తమ సొంత నాయకుడయిన మహెన్—బాజాన్‌ను ప్రధానిగా చేయాలను కొంటున్నారని మంత్రిత్వ శాఖ పేర్కొన్నది.

ఉనూకు కారెన్ తిరుగుబాటుదారుల మద్దతు పవిత్రమయినదిగా వర్ణిస్తూ, తమకు దొరికిన తిరుగుబాటుదార్ల పత్రం ఒకదానిలో కారెన్లు రహస్య కుట్ర ఉన్నదని మంత్రిత్వ శాఖ వివరించింది.

జనరల్ నెవిన్ నాయకత్వాన గల సైనిక ప్రభుత్వాన్ని పడగొట్టి ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించే ఉద్దేశంతో జాతీయ విమోచన సంఘటన ఏర్పాటుచేయడంకోసం కారెన్ తిరుగుబాటుదార్ల నాయకుడు గత మే లో బాంగ్‌కాక్‌లో ఉనూను కలుసుకొన్నారని, అయితే ఉత్తర రాష్ట్రాన్ని విడదీసి ప్రత్యేక కారెన్ దేశాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న రహస్య వాంఛ కారెన్లకు ఇప్పటికీ ఉన్నదని మంత్రిత్వ శాఖ తెలిపింది.

కలకత్తాలో పోలీసు కాల్పులు

ఇద్దరు దుండగుల వధ

కలకత్తా, నవంబరు 6 : కాబా ప్రాంతంలో ఒక పోలీసు కానిస్టేబుల్ హోటలుకు వెడుతూండగా నిన్న కొందరు దుండగులు అతడిని ఎత్తుకునిపోయి రైలుపట్టాలకు అడ్డంగా కట్టి పడవేశారు. ఆ ప్రాంతానికి పోలీసుదళం హుటాహుటిన వచ్చి దుండగులపై కాల్పులు జరుపగా ఒకడు మరణించాడు. పోలీసు కానిస్టేబుల్ బతికి బయటపడ్డాడు.

నిన్న ఉత్తర దక్షిణ కలకత్తాలో జరిగిన సంఘటనలలో పోలీసు కాల్పులలో ఇద్దరు దుండగులు మరణించారు.

ఉత్తర కలకత్తాలో జరిగిన సంఘటనలో పోలీసు డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ జీపులో నెత్తూరుగా దుండగులు బాంబులతో దాడి చేశారనీ, పోలీసు అధికారులకు గాయాలు తగిలాయనీ, పోలీసులు ఒక రవుండ్ కాల్పుగా ఒకడు మరణించాడనీ తెలుస్తున్నది.

కలకత్తాలో పోలీసు కాల్పులు

ఇద్దరు దుండగుల వధ

కలకత్తా, నవంబరు 6 : కాబా ప్రాంతంలో ఒక పోలీసు కానిస్టేబుల్ హోటలుకు వెడుతూండగా నిన్న కొందరు దుండగులు అతడిని ఎత్తుకునిపోయి రైలుపట్టాలకు అడ్డంగా కట్టి పడవేశారు. ఆ ప్రాంతానికి పోలీసుదళం హుటాహుటిన వచ్చి దుండగులపై కాల్పులు జరుపగా ఒకడు మరణించాడు. పోలీసు కానిస్టేబుల్ బతికి బయటపడ్డాడు.

నిన్న ఉత్తర దక్షిణ కలకత్తాలో జరిగిన సంఘటనలలో పోలీసు కాల్పులలో ఇద్దరు దుండగులు మరణించారు.

ఉత్తర కలకత్తాలో జరిగిన సంఘటనలో పోలీసు డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ జీపులో నెత్తూరుగా దుండగులు బాంబులతో దాడి చేశారనీ, పోలీసు అధికారులకు గాయాలు తగిలాయనీ, పోలీసులు ఒక రవుండ్ కాల్పుగా ఒకడు మరణించాడనీ తెలుస్తున్నది.

అంధ్ర, హైదరాబాద్‌ల మధ్య విజయవాడలో పోటీ

ఆంధ్ర, హైదరాబాద్ జట్ల మధ్య రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీ ఈ నెల 8, 9, 10 తేదీలలో విజయవాడ స్టేడియం గ్రౌండ్స్‌లో జరుగుతుంది. ఇందుకుగాను విపులమైన వన్నాహాలు చేస్తున్నారు.

———:o:———

చైనా, ఇటలీల మధ్య దౌత్య సంబంధాలు స్థాపన

పారిస్, నవంబరు 6: కమ్యూనిస్టు చైనా, ఇటలీల మధ్య దవుత్య సంబంధాలు ఏర్పడినవని పారిస్‌లోని ఇటలీ రాయబార కార్యాలయం వారు చెప్పారు.

దవుత్య సంబంధాలను సంబంధించిన తుది పత్రాలను చైనా, ఇటలీ రాయబారులు పరస్పరం అంద జేసుకున్నారు.

ఈ పత్రాలను ధృవీకరించడానికి, వాటిని పెకింగ్, రోమ్‌లకు పంపారు.

1969 ఫిబ్రవరి నుంచి చైనా, ఇటలీ రాయబారుల మధ్య పారిస్‌లో సంభాషణలు జరిగాయి. విటీపలితంగా దవుత్య సంబంధాలు నెలకొల్పడానికి ఉభయ పక్షాలు ఆమోదించాయి.

ఖరారు పత్రాలను ధృవీకరించడానికి ఇటలీమంత్రివర్గం నేడు సమావేశమవుతున్నది.

———:o:———

పోర్టు విక్టర్ సమీపంలో నావికా కళాశాల

భావనగర్, నవంబరు 6: ఇక్కడకు మారు 8 మైళ్ల దూరంలోని విక్టర్ రేవు (పోర్ విక్టర్) నుంచి మూడు మైళ్ల దూరంలో వున్న ఒక బంగళా, నావికా కళాశాలగా ఏర్పాటుచేయటానికి యోగ్యంగా వున్నట్టు తమకు తోచిందని భారత రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ నరేంద్రసింహ మహిదా విలేకరులకు తెలియచేశారు.

శ్రీ మహిదా, పోర్టు విక్టర్ నుంచి ఆ బంగళాకు మైళ్ల దూరం ఎక్కబడిలో వెళ్లి సలిపి వచ్చింది.

నిక్సన్ విధానాలకు గడ్డు స్థితి

అమెరికాలో రాజకీయ పరిశీలకుల భావన

వాషింగ్టన్, నవంబరు 6: అమెరికాలో ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలను బట్టి నిక్సన్ తన విధానాలు కొనసాగించేందుకు మరింత జటిలమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వుంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నిక్సన్ ఈసారి ఎన్నికలలో దేశం నూరు మూల ప్రాంతాలలో కూడా పర్యటించారు. రిపబ్లికన్ పార్టీ ఎన్నికలలో విరివిగా డబ్బు ఖర్చు చేసింది. అయినప్పటికీ ఆశించిన ఫలితం దక్కలేదు. అమెరికాలో ఆర్థిక మాంద్యం, నిరుద్యోగం, అధిక ధరలు పెచ్చరిల్లి పోతున్నందున నిక్సన్ ప్రచారం అమెరికన్ వోటర్లపై కించిత్తు ప్రభావాన్ని కూడా కలగించలేదు.

నిక్సన్ ఇంత తీవ్రంగా లోగడ ఎన్నడూ ఎన్నికల ప్రచారం చేయలేదని పరిశీలకులు పేర్కొన్నారు.

ఎన్నికల ఫలితాలు తెలిసినప్పటినుంచి డెమొక్రాటిక్ పార్టీ నాయకులు చాల సంతోషంతో మాట్లాడుతున్నారు. ఈ పార్టీ ప్రముఖ నాయకులు ఎడ్మండ్ ముస్కీ, పైక్ మాన్స్‌ఫీల్డ్, ఎడ్వర్డ్ కెనెడీ, మాజీ ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీలు 1972 లో జరిగే అమెరికా అధ్యక్ష పదవి ఎన్నికలలో తమ పార్టీ చేపట్టవలసిన వ్యూహం గురించి చర్చలు జరుపుతున్నారు.

వైట్ హౌస్‌పై తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకొనేందుకు కొత్త రాజకీయ వ్యూహాన్ని రూపొందించడానికి ప్రయత్నించడం తప్ప నిక్సన్‌కు ఇక మార్గాంతరం లేదు.

పార్లమెంటులో నిక్సన్ విధానాలకు ఇక నుంచి తీవ్ర ప్రతిఘటన రావడం తథ్యమని పరిశీలకులు పేర్కొన్నారు.

ప్రతినిధుల సభలో ఇప్పుడు డెమొక్రాట్లకు 255 సీట్లు, రిపబ్లికన్లకు 180 సీట్లు వున్నవి. సెనెట్‌లో డెమొక్రాట్లకు 54, రిపబ్లికన్‌లకు 45 స్థానాలు వున్నవి.

4వ ప్రణాళిక ఆఖరుకు 38లక్షల టన్నుల నైట్రోజిన్ ఉత్పత్తి

కేంద్ర మంత్రి వెల్లడి : గత ఏడాది రు 20 కోట్లు విలువగల ఉత్పత్తి నష్టం

కొచ్చిన్, నవంబర 6 : చతుర్థ ప్రణాళిక ఆఖరునాటికి మన దేశంలో నైట్రోజిన్ ఉత్పత్తి 38.10 లక్షల టన్నులకు, దీనిని ప్రణాళిక ఆఖరుకు 60 లక్షల టన్నులకు చేరగలదని కేంద్ర పెట్రోలియం, రసాయనిక ద్రవ్యాల శాఖ సహాయమంత్రి శ్రీ డి. ఆర్. దవాన్ చెప్పారు.

మన దేశంలో ప్రస్తుతం 13.44 లక్షల టన్నుల నైట్రోజిన్ ఉత్పత్తి జరుగుతోంది. 9.95 లక్షల టన్నుల ఉత్పత్తికి నిర్మాణ జరుగుతోంది. నాలుగవ ప్రణాళిక కాలంలో 14.71 లక్షల టన్నుల ఉత్పత్తిని పెంచుతారు.

అమెరికా అభివృద్ధి సంస్థ సహకారంతో నిర్మించిన ఎరువుల కర్మాగారాల నిర్వహణపై జరిగిన గోష్ఠి ని శ్రీ చవాన్ ప్రారంభిస్తూ ఎరువులలో త్వరలో స్వయం సమృద్ధిని సాధించేందుకు కొత్త ప్రాజెక్టులను నిర్మించవలసి ఉన్నదన్నారు.

చతుర్థ ప్రణాళిక ఆఖరుకు ఎరువుల పరిశమలో పెట్టుబడి రు 1000 కోట్లకు పెరుగుతుందని శ్రీ చవాన్ అన్నారు.

1969—70 లో ఎరువుల ఉత్పత్తి 125 వేల టన్నులు తగ్గిందనీ, దీని విలువ రు 20 కోట్ల అనీ ఆయన తెలిపారు. ముడి సరకులు లభించకపోవడం, విద్యుచ్ఛక్తి సరఫరాలో కలిగే చిక్కులు మొదలైన అనేక కారణాల వల్ల యీ నష్టం కలిగింది. అందువల్ల ఫ్యాక్టరీలను నిర్వహించడానికి తగు పద్ధతులను గురించి ఆలోచించవలసి ఉన్నదన్నారు. ఈ ఫ్యాక్టరీలలో గరిష్ఠ ఉత్పత్తిని సాధించాలనీ, అందువల్ల ఉత్పత్తి ఖర్చులు తగ్గగలవనీ అన్నారు.

ఫ్యాక్టరీల నిర్వహణకు తగిన శిక్షణ కూడా అవసరమన్నారు. ఎరువుల కర్మాగారాలకు ఎలాంటి విఘాతం లేకుండా ఎప్పుడూ విద్యుచ్ఛక్తి సరఫరా జరిగేలా చూడాలని ఆయన కోరారు.

ఎకరానికి 55 పౌనుల ఎరువులు

భారత దేశంలో ఎకరానికి 55 పౌనుల కన్నా తక్కువ ఎరువును వినియోగిస్తున్నారని అమెరికా ఆర్థిక సహాయ సంస్థ డైరెక్టర్ శ్రీ లెనార్డ్ జింసాకియో నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు. ఈ ఎరువులను నూలో 50 శాతం వినియోగించ వలసి ఉంది.

1974 నాటికి ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు ఫ్యాక్టరీకి రు 550 కోట్లు పెట్టుబడి అవసరం కాగలదన్నారు.

భారతదేశం 40 కోట్ల టన్నుల ఎరువులను వినియోగించిందనీ, దీనితో 50 శాతం దిగుమతులు చేసుకొంటున్నారనీ, ఇందుకుగాను ప్రతి ఏటా 15 కోట్ల డాలర్ల విదేశ నూతన ద్రవ్యం నష్టం అవుతున్నదనీ చెప్పారు.

జంషెడ్‌పూర్ జైల్‌లో ఖైదీలకు, పోలీసులకు కొట్లాట

జంషెడ్‌పూర్, నవంబరు 6 : విచారణ పూర్తి కాకుండా ఉన్న కొందరు ఖైదీలు తెంగ్‌సెడ్‌పూరు కారాగారంలో నిన్న సాయంత్రం పోలీసులతో కొట్లాటకు దిగగా ఆరుగురు పోలీసులకు ఒక కైదీకి దెబ్బలు తగిలాయి.

కైదీలపై పోలీసులు 30 రౌండ్లు కాల్పులు జరుపగా ఒక్కరు మాత్రం గాయపడ్డారు. కైదీలు పోలీసులపై రాళ్లు విసిరారని, కారాగార ప్రతినిధి పి.టి.ఐ. విలేకరికి తెలిపారు.

కైదీల కోర్కెలను అధికారుల దృష్టికి తీసుకురావటానికి అధ్యక్షులు 30 మంది 400 మంది కైదీలు సైకిళ్లు పైనే ఉన్నారు.

బెంగాల్‌లో పరిస్థితి

ప్రధాని ప్రభృతులతో గవర్నర్ సలహాదారు చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 6 : పశ్చిమబెంగాలులోని శాంతి, భద్రతల పరిస్థితిని గురించి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతోను, కేంద్ర మంత్రులతోను నిన్న బెంగాల్ గవర్నరు ప్రధాన సలహాదారు శ్రీ బి.బి. ఘోష్ చర్చించారు.

అనంతరం శ్రీ ఘోష్ పత్రికలవారితో మాట్లాడుతూ, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం విస్తరణకు గల అవకాశాలను గురించి కేంద్రప్రభుత్వం పరిశీలించాలని ఇదివరలో రాష్ట్రప్రభుత్వం చేసిన సూచనను తాము మరల తెలిపామన్నారు.

శ్రీ ఘోష్ నిన్న ఉక్కు భారీ ఇంజినీరింగ్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్‌ను, దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ కె.పి. పంత్‌ను, దేశీయాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్.పి. సింగ్ ప్రభృతులను కలిసికొన్నారు.

వచ్చే పార్లమెంటు సమావేశంలో బెంగాలుకు సంబంధించిన అనేక విషయాలు ప్రస్తావనకు రావచ్చునని, అందువల్ల రాష్ట్రంలోని తాజా పరిస్థితిని గురించి కేంద్రానికి వివరించడమే తమ రాకలో ప్రధాన ఉద్దేశమని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో పరిస్థితి మధ్యంతర ఎన్నికల నిర్వహణకు అనుకూలంగా ఉన్నదా అని పశ్చించగా, అది రాజకీయ సమస్య అనీ, తామేమీ చెప్పలేమనీ శ్రీ ఘోష్ చెప్పారు.

అయితే, బెంగాలులో పరిస్థితి అధికారుల చేయిదాటిపోయిందనీ, సామూహిక హత్యలు జరుగుతున్నాయనీచెప్పడం తప్పుఅనీ, పరిస్థితి అదుపులో ఉన్నదనీ ఆయన అన్నారు.

కొందరు వ్యక్తులను అక్కడక్కడ హత్య చేస్తున్నారనీ, వీటి నిరోధానికి చర్యలు తీసుకుంటున్నామనీ, రాష్ట్రపతిపాలన విధించిన తర్వాత పరిస్థితి చాలా మెరుగయిందనీ అన్నారు.

———:o:———

కలకత్తాలో ఊరేగింపు

కలకత్తా, నవంబరు 6: కలకత్తాలోకాంగ్రెసు కార్యకర్తలు ఊరేగింపుగా చిత్తరంజన్ దాసు సతీమణి శ్రీమతి బసంతిదేవి ఇంటికి వెళ్ళి ఆమె ఆశీర్వచనాలు పొందారు.

దేశబంధు సి. ఆర్. దాసు దేనికోసంపాటుపడ్డారో వివరించి దేశాభివృద్ధికి కృషి చేయవలసిందిగా కార్యకర్తలను ఆమె కోరారు.

ముందు ఊరేగింపు ఆలీపూరు సెంట్రల్ జైలుకు వెళ్లింది. స్వాతంత్ర్యోద్యమంలో పలుసార్లు దేశబంధుదాసు ఆ కారాగారంలో ఉన్నారు. అక్కడ గల ఆయన చిత్రపటానికి పూల మాలలు వేశారు.

మహాత్మాగాంధి, నేతాజీబోసు, జవహర్‌లాల్‌నెహ్రూల చిత్రపటాలకు కూడా పూల మాలలు వేశారు.

బెంగాల్ గవర్నర్ జోహార్లు

కలకత్తా, నవంబరు 6: ఆకాశవాణి భవనం ముందు చిత్తరంజన్‌దాసు నిలువెత్తు విగ్రహాన్ని పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. ధావన్ ఆవిష్కరించారు.

తమ సంస్కృతికి మచ్చ లేదు విధంగా విప్లవం ఉండరాదని లెనిన్ చెప్పిన భావాన్ని గవర్నర్ శ్రీ ధావన్ ప్రస్తావించారు.

ఈ దేశంలో మహాత్మా గాంధిని తదితర జాతీయ నాయకులను కొంతమంది యువకులు కించపరచడం సముచితం కాదన్నారు.

విప్లవం పేరుతో కొందరు యువకులు పెద్దవారి పేరు ప్రతిష్ఠలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

సూయజ్ రంగంలో కాల్పుల విరమణ కొనసాగింపు

జారింగ్ చర్చలు ప్రారంభించడానికి కొద్ది వారాలు పట్టవచ్చునని వెల్లడి

కైరో, నవంబర్ 6 :

సూయజ్ రంగంలో ఈజిప్టు, ఇజ్రేల్‌ల మధ్య కాల్పుల విరమణ మరి మూడు మాసాలపాటు కొనసాగుతుంది.

గడువు పొడిగింపు గత అర్ధరాత్రినుంచి అమలులోకి వచ్చింది.

అయితే సమితి దూత డాక్టర్ గున్నార్ జారింగ్ ఆధ్వర్యంలో అరబ్బులకు, ఇజ్రేలీలకు మధ్య శాంతి సంభాషణలు వెంటనే ప్రారంభమయ్యే సూచనలు కనిపించడం లేదు.

సమితి సర్వప్రతినిధి సభలో పశ్చిమాసియా సమస్యపై చర్చ జరిగినప్పుడు, తీర్మానంపై వోటింగు జరిగినప్పుడు వాలుగు అగ్రరాజ్యాల మధ్య చీలికలు వచ్చాయి. అందుచేత తిరిగి ఈ రాజ్యాలు సమావేశమై డాక్టర్ జారింగ్ ద్వారా చర్చలు ప్రారంభింపజేయడానికి మరికొన్ని వారాలు పట్టగలదని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

ఆగ్నేయ—ఆసియన్ తీర్మానం సమితి సర్వప్రతినిధి సభలో ఆమోదించబడటం, అమెరికా, ఇజ్రేల్‌లకు చెంపపెట్టు అని ఈజిప్టు పత్రికలు హర్షం ప్రకటించాయి.

సమితి తీర్మానం కాల్పుల విరమణ కొనసాగింపునకై ఈజిప్టుకు ప్రోత్సాహమిచ్చింది. సమితిలో జరిగిన చర్చలు శాంతి కృషికి తోడ్పడగలవా లేదా అన్న సందేహాన్ని పరిశీలకులు వెలిబుచ్చారు.

సూయజ్ రంగంలో కాల్పుల విరమణ గడువు నిన్న అర్ధరాత్రి ముగిసింది. కాని ఆ వెంటనే పోరాటం ప్రారంభం కాగలదేమోనన్న అనుమానంతో ఉభయ పక్షాలమధ్య ఉద్రిక్త స్థితి నెలకొన్నది. కాని పరిహద్దులలో ఎక్కడా ఎలాంటి సంఘటనా జరిగినట్లు సమాచారం రాలేదు.

కాల్పుల విరమణ కొనసాగించడానికి ఉభయ పక్షాలు వేర్వేరు షరతులపై ఆమోదించాయి.

ఈజిప్టు దళాలు అక్రమత్తం చేయబడినవి. కాని ఇజ్రేలీలు ప్రత్యేకించి ఇట్టి చర్యలేవీ గైకొన లేదు.

జారింగ్‌తో చర్చలు

న్యూయార్క్: సమితిప్రత్యేక దూత గున్నార్ జారింగ్ నిన్న ఇజ్రేల్ విదేశాంగ మంత్రి అబా ఇబాన్‌ను, జోర్డాన్ ప్రతినిధి మహమ్మద్ ఎల్‌ఫారాను విడివిడిగా కలుసుకుని సంభాషించారు.

జారింగ్‌తో చర్చలు జరుపవలసిందిగా ఇజ్రేల్‌పై ఒత్తిడి వస్తున్నదని తెలుస్తున్నది.

నాలుగు అగ్ర రాజ్యాలు ఈ నెల తొమ్మిదవ తేదీన సమావేశమై పశ్చిమాసియా సమస్యపై చర్చించవలసి వున్నది.

ఈజిప్టు సైన్యాల అప్రమత్తత

పోరాటం తిరిగి రాగలదన్న అనుమానంతో

కైరో, నవంబర్ 6: ఈజిప్టు సరిహద్దులలోను, ఇతర ప్రాంతాలలోను సైనిక దళాలను నిన్న అప్రమత్తం చేశారు.

కాల్పుల విరమణను మరి మూడు మాసాల వరకు కొనసాగించగలమని ఈజిప్టు, ఇజ్రేలులు నిన్న లాంచనంగా ప్రకటనలు చేసినప్పటికీ ముందు జాగ్రత్తల నిమిత్తం ఈజిప్టు ప్రభుత్వం తన సైన్యాలను అప్రమత్తం చేసింది.

ఏ క్షణంలోనైనా పోరాటం తిరిగి ప్రారంభం కాగల అవకాశాలు ఉన్నందున తాము చర్య తీసుకున్నామని ఈజిప్టు అధికారులు చెప్పారు.

సూయజ్ రంగంలో కూడా పౌర రక్షణ దళాలు సహా అన్ని సైన్యాలు అప్రమత్తంగా ఉన్నవని వారు తెలిపారు. ఇజ్రేల్ నమ్మడానికి వీలులేనిది కాబట్టి తాము ఈ చర్యలు తీసుకున్నామని వారు పేర్కొన్నారు.

మధ్యంతర ఎన్నికలు జరిగితే కొత్త కాంగ్రెస్‌కె విజయం

ఎస్. డి. శర్మ ఆశాభావం

ఆగ్రా, నవంబరు 6: దేశంలో మధ్యంతర ఎన్నికలు జరిగితే కొత్త కాంగ్రెసుకు పెద్ద మెజారిటీ రాగలదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. శర్మ నిన్న యిచ్చట పేర్కొన్నారు.

విలేఖరుల సమావేశంలో శ్రీ శర్మ ప్రసంగిస్తూ, ప్రజలు కొత్త కాంగ్రెసును బలపరుస్తున్నారనీ, యిటీవల జరిగిన ఎన్నికలలో యీ విషయం స్పష్టమైనదనీ అన్నారు.

ఉభయ కాంగ్రెసులు యిప్పటికీ సమైక్యం కావటానికి అవకాశాలున్నాయని యిటీవల శ్రీ కామరాజ్ చేసిన ప్రకటనను గురించి ఒక విలేఖరి అడుగగా, సంస్థా కాంగ్రెసు తన తప్పు తెలుసుకుని కొత్త కాంగ్రెసులో చేరితే తాము సంతోషిస్తామని శ్రీ శర్మ అన్నారు.

మండపేటలో అగ్నిప్రమాదం

మండపేట, నవంబరు 6: ఈ నెల రెండవ తేదీ సోమవారం ఉదయం 11.30 గంటలకు దేవాంగులపేటలో అగ్ని ప్రమాదం సంభవించి 1 బొగ్గుల ఆడితి, పది తాటాకు పాకలు తగులబడిపోయాయి. సుమారు 50 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేయబడింది. మంటలను ఆర్పడంలో అగ్నిమాపక దళం వారికి పురజనులు సహాయపడ్డారు.

'రిపబ్లికన్లకే విజయం'

అమెరికాలో న్నికలపై నిక్సన్ వ్యాఖ్య

శాన్‌క్లిమెంటి, నవంబర్ 6 : అమెరికన్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే తన విధానాలను ప్రజలు ఆమోదించారని విదితమవుతున్నదని అధ్యక్షుడు నిక్సన్ ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ చెప్పారు.

ఈ ఎన్నికలలో రిపబ్లికన్లకే విజయం లభించినదని తాము భావిస్తున్నామన్నారు. డెమొక్రాట్లకు పంథ్యాబలం ఉన్నప్పటికీ విదేశాంగ విధానంలోను దేశీయ విధానంలోను కీలక సమస్యలపై ఉభయ సభలలోను తమకే మద్దతు లభించగలదని నిక్సన్ చెప్పారు.

డెమొక్రాటిక్ పార్టీ జాతీయ కమిటీ అధ్యక్షుడు లారెన్స్ వోబ్రిన్ వాషింగ్టన్‌లో ఒక ప్రకటన చేస్తూ, ఎన్నికల ఫలితాలు నిక్సన్ ప్రభుత్వ వైఫల్యాలను వెల్లడిస్తున్నవని, తమ పార్టీకే ఘన విజయం లభించినదని చెప్పారు.

అమెరికా రాజకీయరంగంలో ఇప్పుడు గణనీయమైన మార్పులువచ్చినవని, 1972లో అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికలలో నెగ్గడానికి తమ పార్టీకే హెచ్చు అవకాశాలు కలవని ఆయన అన్నారు.

నిక్సన్ విధానాలు విఫలమైనవని రిపబ్లికన్ సెనెటర్ మార్క్‌హాట్‌ఫీల్డ్ విమర్శించారు.

పటివేయబడిన దొంగరవాణా వస్తువులు

కోజికోడ్‌లో కస్టమ్స్ గిడ్డంగి నుంచి అదృశ్యం

కోజికోడ్, నవంబరు 6: కస్టమ్స్ అధికారులు దాడులు జరిపి స్వాధీనం చేసుకున్న అనేక వేల ఖరీదు చేసే దొంగ రవాణా వస్తువులు ఇక్కడి కస్టమ్స్ గిడ్డంగుల నుంచి అజ లేకుండా పొయినట్టు తెలియవచ్చింది.

ఖరీదైన విదేశీ వస్త్రాలు స్థానే తక్కువ రకం వస్త్రాలను పుంచినట్లు కూడా కనుగొనబడింది.

దర్యాప్తు జరుగుతున్నది. ఉండవలసిన వస్తువుల జాబితా తయారు చేస్తున్నారు.

కొందరు అధికారులను ఇతర చోట్లకు బదిలీ చేశారు.

విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది


విజయవాడ శ్రీసరస్వతీలో
అంజలీ పిక్చర్స్
వరదేవి
దర్శకత్వం
L.V.ప్రసాద్
అంజలీదేవి
రేలంగి
సూర్యకాంతం
వసంత
ప్రసాద్
తారాగణం
పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు
పద్మశ్రీ శివాజీగణేశన్
నటసార్వభౌమ